



# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :293 17 గురువారం సెప్టెంబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు

- రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ మధ్య పూర్తి సమన్వయం ఉందన్న శ్రీధర్ బాబు
- రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ గెలుస్తుందని వ్యాఖ్య
- అసెంబ్లీని సుదీర్ఘంగా నిర్వహించడం బీఆర్ఎస్ నేతలకు నచ్చదని విమర్శ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమ పరిపాలనా, రాజకీయ సమన్వయం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒకే దిశలో పయనిస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తిరిగి ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో చర్చించాలనే తాము భావించామని... అయితే సభకు ముఖం చాటేసే వ్యూహంతోనే కావాలని గందరగోళం సృష్టించి వారు సభ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారని ఆరోపించారు. ...మిగతా 2 లో...

## లండన్ 'ది షార్డ్' వద్ద సీఎం విజయ్ ఈవెంట్ రద్దు... తీవ్ర నిరాశలో అభిమానులు

- లండన్ లో ఉన్న విజయ్ ని చూసేందుకు వేచిచూసిన వందలాది మంది అభిమానులు
- భద్రతా కారణాలతో కార్యక్రమాన్ని రద్దు చేసిన లండన్ మెట్రోపాలిటన్ పోలీసులు
- ఈరోజు భారత్ కు తిరిగి రానున్న విజయ్



తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ని చూసేందుకు లండన్‌లోని అత్యంత ఎత్తైన భవనం 'ది షార్డ్' వద్ద నిన్న వంద లాది మంది అభిమానులు భారీగా గుమి గూడారు. అయితే, అత్య ధిక జనసం దోహం కారణంగా భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని లండన్ మెట్రో పాలిటన్ పోలీసులు హెచ్చరించడంతో ఆ కార్యక్రమాన్ని నిర్వాహకులు రద్దు చేశారు. గంటల తరబడి వరుసల్లో వేచి ఉన్న అభిమా నులకు ఈ నిర్ణయం తీవ్ర నిరాశను మిగిల్చింది. ...మిగతా 2 లో...

## అంతా అబద్ధం.. రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్

- ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని సవాల్
- తనతో పాటు పలువురి ఆస్తులపైనా సీబీఐ విచారణకు డిమాండ్
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఎదురుదాడి
- గుంపు మేస్త్రీ, గుంటనక్క కలిసే ఉన్నారని కవిత విమర్శ
- ముఖ్యమంత్రిపై తమకు నమ్మకం లేదని వ్యాఖ్య



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని, ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు. ...మిగతా 2 లో...

## సెప్టెంబర్ 17 వేడుకలు

### కేంద్ర ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి.. రాష్ట్ర కార్యక్రమానికి రేవంత్ రెడ్డి



- సెప్టెంబర్ 17న కేంద్రం, రాష్ట్రం వేర్వేరు పేర్లతో వేడుకలు
- కేంద్ర విమోచన వేడుకలకు అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ
- రాష్ట్రంలో 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహణ
- సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వేడుకలు

2 లో

హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.



'మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'..

## పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

- అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నలు
- పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కిలీ ఎన్ఓసీ ఆరోపణ
- గంగుల కమలాకర్ భూములపైనా మంత్రి వ్యాఖ్యలు
- 22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములని వెల్లడి
- 47,440 ఎకరాలు తగ్గించినట్లు ప్రభుత్వం వెల్లడి

మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు హరీశ్‌రావు మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?" అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యాని ంచారు.

...మిగతా 2 లో...

## శరత్‌చంద్ర రచనలు చదవండి.. యువతకు ప్రధాని పిలుపు...

- ప్రఖ్యాత బెంగాలీ రచయిత శరత్‌చంద్రకు ప్రధాని మోదీ నివాళి
- 150వ జయంతి సందర్భంగా రచయితను స్మరించుకున్న ప్రధాని



- ఆయన రచనలు సామాజిక సంస్కరణ, మహిళా హక్కులకు అద్దం పట్టాయన్న మోదీ

ప్రముఖ బెంగాలీ రచయిత, బహుముఖ ప్రజ్ఞాశాలి శరత్‌చంద్ర ఛటోపాధ్యాయ 150వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు ప్రధాని సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. శరత్‌చంద్ర సాహిత్య వైభవాన్ని, సామా జిక సంస్కరణల పట్ల ఆయనకున్న అంకితభావాన్ని స్మరించుకున్నారు. శరత్‌చంద్ర రచనలు కేవలం బెంగాలీ భాషకే పరిమితం కాలేదని, దేశంలోని అన్ని ప్రాంతీయ భాషలతో పాటు పలు విదేశీ భాషల్లోకి కూడా అనువాదమయ్యాయని ప్రధాని పేర్కొన్నారు. 19వ శతాబ్దపు భారతదేశాన్ని, ముఖ్యంగా గ్రామీణ బెంగాలీ సామాజిక పరిస్థితులను ఆయన తన రచనల్లో అత్యంత వాస్తవికతతో ఆవిష్కరించారని కొనియాడారు. ...మిగతా 2 లో...



## 22ఏ భూములపై గుడ్‌న్యూస్...

### సీఎం రేవంత్ కీలక హామీలు

- 22ఏ సమస్యల్లో 12 అంశాలను గుర్తించినట్లు సీఎం వెల్లడి
- యూఎల్‌సీ భూములపై త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని ప్రకటన
- పెండింగ్ రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తామని హామీ
- పొరపాటున 22ఏలో చేరిన భూములు తొలగిస్తామని భరోసా
- క్రమబద్ధీకరించిన, వేలం భూములకు 22ఏ నుంచి విముక్తి కల్పిస్తామన్న రేవంత్

22ఏ భూముల సమస్యల పరిష్కార ంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. 22ఏ సమస్యల్లో 12 రకాల అంశాలను గుర్తించామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. యూఎల్‌సీ భూముల విషయంలో త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని చెప్పారు. అధీకృత లేఅవుట్లలో పెం డింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరి స్తామని సీఎం ప్రకటించారు. హెచ్‌ఎండీఏ, డీటీసీపీ అనుమతులు ఉన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్లు కూడా చేస్తా మన్నారు. ఇకపై 22ఏ జాబితాలో భూమిని చేర్చడం, తొలగించడం కోసం స్పష్టమైన నిబంధనలు తీసుకొ స్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. పొర పాటున వ్యక్తి గత భూములు 22ఏ జాబితాలో చేరితే కలెక్టర్లు, ఆర్డీవోలు వాటిని తొల గించేలా చర్య లు తీసుకుం టామ న్నారు.

...మిగతా 2 లో...

## ఓటుకు నోటు కేసు...

### రేవంత్ రెడ్డి, సండ్ర పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ



తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు' కేసుపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం (జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనా) విచారణ జరిపింది. తమపై నమోదైన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు చట్టపరంగా చెల్లదని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారం ముమ్మాటికీ ప్రజాప్రాతినిధ్య/ఎన్నికల నిబంధనలకు సంబంధించిందని, దీనిపై దర్యాప్తు చేసే అధికారిక పరిధి ఏసీబీకి లేదని స్పష్టం చేశారు. 2015లో కేసు నమోదైన నాటికి అమల్లో ఉన్న చట్టాలను ప్రస్తావిస్తూ... నాటి నిబంధనల ప్రకారం లంచం ఇవ్వడం/తీసుకోవడం అనే ప్రక్రియను ఎన్నికల కేసుగా చూడాలి తప్ప, అవినీతి నిరోధక చట్టం కింద నేరంగా పరిగణించలేమని న్యాయవాదులు వాదించారు. గతంలో ఈ కేసును సమగ్రంగా విచారించిన ధర్మాసనంలోని ఒక న్యాయమూర్తి పదవీ విరమణ చేయడంతో, ప్రస్తుత నూతన త్రిసభ్య ధర్మాసనం విచారణను మొదటి నుంచి చేపట్టింది. ఇరుపక్షాల ప్రాథమిక వాదనలను విన్న ధర్మాసనం, తదుపరి తుది విచారణ తేదీని త్వరలోనే సుప్రీంకోర్టు రిజిస్ట్రీ ద్వారా ఖరారు చేయనున్నట్లు వెల్లడించింది.

...మిగతా 2 లో...

పిటిషన్లపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం ఈ అంశంపై విచారణ జరిపే పరిధి ఏసీబీకి లేదన్న పిటిషనర్ల తరఫు లాయర్లు నాటి నిబంధనల ప్రకారం ఈ అంశాన్ని ఎన్నికల ప్రక్రియగానే చూడాలని వాదన

# ఘనంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 16:

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 47వ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకుని బుధవారం మంథని డిపో వద్ద ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో సెక్రటరీ రాపెల్లి రాజయ్య అధ్యక్షత వహించగా డిపో అధ్యక్షులు పల్లెర్ల ఆంజనేయులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు బూడిద గణేష్ మాట్లాడుతూ 1971 సెప్టెంబర్ 16వ తేదీన స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సంఘాన్ని స్థాపించడం జరిగింది అన్నారు. ఆ రోజుల్లో కార్మిక వర్గం అంతా రెండు శత్రు వర్గాలుగా చీలిపోయిందని, కార్మికులను ఐక్యం చేసి, హక్కులు సాధించటం కోసమే స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఆ క్రమంలోనే అనేక సందర్భాల్లో అన్ని సంఘాలను ఐక్యం చేసి, ఐక్య పోరాటాలు నిర్వహించడం జరిగిందని, కార్మికుల హక్కుల సాధన కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నిరంతరం కార్మికులను చైతన్యం చేయడంతో పాటు, కార్మిక సంఘాలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తోందని చెప్పారు..ఇటీవలి కాలంలో కార్మికులపై యాజమాన్యం విపరీతమైన పని భారాన్ని పెంచుతుందని, డ్యూటీలకు ఓటి తగ్గిస్తోందని, రెండు రోజుల పని దినాలు కలిగిన డ్యూటీలను ఒకరోజుగా మార్చి వేస్తోందని,ఉన్న సర్వీసులకు అదనపు కిలోమీటర్లు జోడిస్తుందని, కార్మికులకు నష్టం చేసే విధానాలను యాజమాన్యం అనుసరిస్తుందని ఆయన మండిపడ్డారు. యాజమాన్యం పనిభారాలను ఉపసంహరించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి వెనుకాడ బోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వేల్పుల సురేష్ పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత మంథనికి ప్రజలు సహకరించాలి

## -మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

## -5వ వార్డులో వార్డు సందర్శన కార్యక్రమము

మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 16:

పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత మంథనికి ప్రజలు సహకరించాలని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా బుధవారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కూచిరాజ్‌పల్లి లోని బీసీ కాలని, ఎస్సి కాలని,డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతలలో, శ్రీరామ్ నగర్ లోని పలు వీధులలో రోడ్ల వెంట పేరుకుపోయిన చెత్త, మురికి కాలువల్లోని వ్యర్థాలు, పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ తో కలిసి పరిశీలించారు. పారిశుధ్య సిబ్బందితో ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా శుభ్రత పనులు చేపించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని అలాగే వినాయక ఉత్సవాల సందర్భంగా నిర్వహించే భోజన కార్యక్రమాలలో ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదన్నారు.వాటికి బదులుగా మోదుగు ఆకులతో తయారు చేసిన విస్తర్లు, పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలి. ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్లు తదితర ప్లాస్టిక్ చెత్తను వినియోగించినట్లయితే, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ఆ చెత్తను తీసుక వెళ్లారని తెలిపారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు ప్లాస్టిక్ నివారణ చర్యల్లో భాగస్వాములై, ప్లాస్టిక్ రహిత మంథనిని నిర్మించేందుకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# గంగాపురిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 16:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాపురి గ్రామ ప్రజలు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతా అబద్ధం.. రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్

మొదటిపేజీ తరువాయి

కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్ ఫాంహౌస్‌లోని సీఎం గూఢచారి, నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులందరి భూములపై సమగ్ర విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు.'గుంపు మేస్త్రీ – గుంటనక్క' ముమ్మాటికీ కలిసే ఉన్నారని ఈ సందర్భంగా కవిత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కానీ, ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన దానికంటే గజం భూమి అదనంగా ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు, కవిత సవాల్‌తో రాష్ట్ర రాజకీయాల్లో భూముల వివాదం మరింత వేడెక్కింది.

# 'మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'.. పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్‌ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్‌ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు.22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు

మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 16:

మంథని పట్టణంలోని నడివీధిలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామడుగు ప్రభాకర్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం పరామ ర్శించారు. అదేవిధంగా మంథని పట్టణంలోని అనారోగ్యంతో బాధపడు తున్నా దంతాలపల్లి గ్రామానికి చెందిన భీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లి సతీష్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. మంథని మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చిందు యక్షగానం కళాకారుడు గడ్డం లక్ష్మయ్యను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చిందు యక్షగానం వంటి తెలంగాణ జానపద కళలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. కళాకారులు తమ జీవితాలను కళకు అంకితం చేసి మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నారని అన్నారు. గడ్డం లక్ష్మయ్య త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



# 22ఏ భూములపై గుడ్‌న్యూస్... సీఎం రేవంత్ కీలక హామీలు

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం క్రమబద్ధీకరించిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. జీవో 166, జీవో 59, జీవో 58 కింద క్రమబద్ధీకరించిన భూములకు కూడా ఇది వర్తిస్తుందన్నారు. వేలంలో కొనుగోలు చేసిన భూములు, బ్యాంకుల్లో తనఖా పెట్టి వేలం వేసిన భూములను కూడా 22ఏ జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు. ధరణి వ్యవస్థపై గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సీఎం విమర్శించారు. నీటి ప్రాజెక్టుల తర్వాత కేసీఆర్ దృష్టి భూములపై పడిందని ఆరోపించారు. భూదోపిడీ ఆలోచనల నుంచే ధరణి పుట్టిందన్నారు. కేసీఆర్, సోమేశ్‌కుమార్ కలిసి ధరణిని రూపొందిం చారని చెప్పారు.ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టిందన్న ఆరో పణలపైనా రేవంత్ స్పందించారు. అసలు వివాదం 3.73 లక్షల ఎకరాల ప్రైవేట్ పట్టా భూముల గురించేనన్నారు. వాటిని చూపించి కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారంటూ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.హైకోర్టు ఆదేశాల మేరకు 2025లో నిషేధిత భూముల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచామని సీఎం తెలిపారు.

# లండన్ 'ది షార్డ్' వద్ద సీఎం విజయ్ ఈవెంట్ రద్దు... తీవ్ర నిరాశలో అభిమానులు

మొదటిపేజీ తరువాయి

"శాంతిభద్రతలు, ప్రజా భద్రత దృష్ట్యా ముందస్తు అనుమతి లభించకపోవడంతో ఈ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి బృందానికి చెందిన ప్రతినిధి మైక్‌లో ప్రకటించారు. "తమిళనాడులో చూసే జనసందోహంతో పోలిస్తే ఇది చాలా తక్కువే అయినప్పటికీ, భద్రత పరంగా పోలీసుల నిర్ణయం సహేతుకమైనదే. కానీ గంటల తరబడి హోటల్ బయట వేచి ఉన్న అభిమానులకు నిరాశ తప్పలేదు" అని ఒక యువ అభిమాని పేర్కొన్నారు.మరోవైపు, తమిళనాడును ఆసియాలోనే అధునాతన తయారీ, సాంకేతిక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా విజయ్ నేతృత్వంలోని బృందం బ్రిటన్ పర్యటన చేపట్టింది. ఈ పర్యటనలో భాగంగా రూ. 12,300 కోట్ల విలువైన ఒప్పందాలపై సంతకాలు జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో దాదాపు 9,400 కంటే ఎక్కువ ఉన్నత స్థాయి ఉద్యోగాలు లభించనున్నాయనే అంచనాలు ఉన్నాయి. తన యూకే పర్యటనను ముగించుకుని విజయ్ ఈరోజు భారత్‌కు చేరుకోనున్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ నేతలకు శాసనసభ ప్రజాస్వామ్య నియమావళి, సభ నిర్వహణ అస్సలు నచ్చవని విమర్శించారు. తమ పదేళ్ల పాలనలో అసెంబ్లీని అతి తక్కువ రోజులు నడిపిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సుదీర్ఘంగా సభను నిర్వహిస్తుంటే తట్టుకోలేక పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. సభాపతి స్థానాన్ని అవమానిస్తూ, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచేందుకు బీఆర్ఎస్ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలిచేస్తోందని శ్రీధర్ బాబు దుయ్యబట్టారు.

# శరత్‌చంద్ర రచనలు చదవండి.. యువతకు ప్రధాని పిలుపు...

మొదటిపేజీ తరువాయి

నేటికీ ఆయన రచనలు విశేష ఆదరణ పొందడానికి ఇదే ప్రధాన కారణమని వెల్లడించారు.కేవలం రచయితగానే కాకుండా, సామాజిక సంస్కరణలు, మహిళా హక్కులు, జాతీయవాదం పట్ల శరత్‌చంద్ర ఛటోపాధ్యాయ ప్రదర్శించిన నిబద్ధత ఎంతో స్ఫూర్తిదాయకమని మోదీ ప్రశంసించారు. భావితరాల యువత ఆయన రచనలను మరింత ఎక్కువగా చదవాలని ఈ సందర్భంగా ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

# సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి.. రాష్ట్ర కార్యక్రమానికి రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఏపీఎఫ్ బలగాల పరేడ్‌ను పరిశీలించనున్నారు. గత కొన్నేళ్లుగా సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహిస్తోంది. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు.ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరిం చనున్నారు.1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. ఈ రోజును ఏ పేరుతో నిర్వహించాలన్న దానిపై తెలంగాణలో కొన్నేళ్లుగా రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, 2023లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా నిర్వహించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుంచి 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా వేడుకలు నిర్వహిస్తోంది.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

17 గురువారం సెప్టెంబర్ 2026

3

www.prajaveekshanam.in

# సంపాదకీయం

## ప్రపంచ దేశాలు చొరవ తీసుకోవాలి

ప్రపంచవ్యాప్తంగా నేడు జరుగుతున్న యుద్ధాలపై ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ యుద్ధాలవల్ల ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభం లోకి నెట్టింది. నేడు పలు దేశాల మధ్య యుద్ధాల వల్ల అన్ని దేశాలలో నిత్యావసర ధరలు ఎగిసిపడుతున్నాయి. వాస్తవానికి యుద్ధాలు మానవాళికి అపారమైన నష్టాన్ని మిగిల్చాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో కోట్లాది మంది సైనికులు, ప్రజలు మరణించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణుశక్తి, సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో మరింత భయంకరమైన విధ్వంసం జరిగింది. దాదాపు ఎనిమిది కోట్ల మంది ప్రాణ నష్టం, లక్షల కోట్ల ధన నష్టం జరిగింది. దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలాయి. అయినా, ప్రపంచానికి శాశ్వత శాంతి లభించలేదు. లీగ్ ఆఫ్ నేషన్స్, ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి వంటి సంస్థలు ఏర్పడినా ప్రపంచంలో యుద్ధాలు ఆగలేదు. సామ్రాజ్యవాదం, ఆర్థిక ఆధిపత్యం, మతపరమైన విద్వేషాలు, పరోక్ష యుద్ధాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. రెండు ప్రపంచ యుద్ధాల అనంతరం కొరియా, వియత్నాం యుద్ధాలు కూడా లక్షలాది ప్రాణాలను బలి తీసుకున్నాయి. పాలస్తీనా––ఇజ్రాయెల్ ఘర్షణలు, ఉక్రెయిన్ యుద్ధం వంటి సంఘటనలు ప్రపంచాన్ని అశాంతి వైపు నెడుతున్నాయి. గతం నుంచి పాఠాలు నేర్చుకోవడంలో మానవజాతి విఫలమవుతోంది. కళింగ యుద్ధానంతరం పశ్చాత్తాపం చెందిన అశోకుడు.. ప్రజల సంక్షేమం, శాంతి, అభివృద్ధి కోసం కృషి చేశాడు. ప్రస్తుతం ప్రపంచంలో అలాంటి పరివర్తన ఎంతవరకు కనిపిస్తోంది?! వసుధైవ కుటుంబకంలో ప్రపంచమంతా ఒక కుటుంబమే. అయినప్పటికీ, ఆధిపత్య ధోరణులు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులు, మతపరమైన ద్వేషాన్ని రెచ్చగొట్టే వర్గాలు యుద్ధానంతర సమాజ దుస్థితిని మరిచిపోతున్నాయి. అణ్వాయుధాలు, ఖండాంతర క్షిపణులు, అపారమైన ఆయుధ సంపత్తి శాంతిని తీసుకురాలేవు. అదే సంపదను పేదరికం, ఆకలి, వైద్యం, విద్య కోసం వినియోగిస్తే ప్రపంచం మరింత సంతోషంగా మారుతుంది. యెమెన్, సూడాన్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాల్లో ప్రజలు నేటికీ ఆకలి, నిరాశ్రయం, అనారోగ్యంతో బాధపడుతున్నారు. మానవాళిపై దయ, ప్రేమ, సహానుభూతి పెరిగినప్పుడే సుస్థిర శాంతి సాధ్యమవుతుంది. శాంతి చర్చలు కేవలం రాజకీయ ప్రయోజనాలకే పరిమితం కాకుండా మానవ సంక్షేమానికి దారి తీయాలి. ప్రపంచ శాంతి స్థాపనలో భారతదేశం తన సాంస్కృతిక వారసత్వం, అహింసా సిద్ధాంతం, "వసుధైవ కుటుంబకం" భావనల ద్వారా మార్గదర్శకత్వం వహించాలి. మరోవైపు పశ్చిమాసియాలో ఇరాన్?తో చేస్తున్న యుద్ధం అమెరికాకు తీవ్ర ఆర్థిక భారంగా మారుతోంది. 2026 ఆగస్టు నాటికి అమెరికా రక్షణ శాఖ ఈ యుద్ధం కోసం సుమారు 38 బిలియన్? డాలర్లు (సుమారు రూ.3.65 లక్షల కోట్లు) మేర ఖర్చు చేసినట్లు కాంగ్రెషనల్? బడ్జెట్ ఆఫీస్? (సీబీఓ) తాజా నివేదికలో పేర్కొంది. ఒక వేళ యుద్ధం తీవ్రత జులై నాటి స్థాయికి పెరిగితే, అమెరికా నెలవారీ యుద్ధ ఖర్చు 3 బిలియన్? డాలర్లకు చేరే అవకాశం ఉందని హెచ్చరించింది.సీబీఓ అనేది అమెరికా కాంగ్రెస్?కు, బడ్జెట్?, ఆర్థిక విశ్లేషణలు అందించే ఒక నిష్పాక్షిక సంస్థ. ఇది తాజాగా "ఇరాన్?పై అమెరికా సైనిక చర్యల ఖర్చు అంచనా" అనే పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది. అందులో ఇరాన్?తో యుద్ధానికి సంబంధించిన ఖర్చులను నాలుగు విభాగాలుగా చూపించింది. అవి ఏమిటంటే? రక్షణ శాఖ కార్యకలాపాలు, రవాణా, నిర్వహణ ఖర్చులు; ఆర్కొట్? ఖర్చులు (ఒకదాని కోసం కేటాయించినవి మరొకదానికి వాడడం వల్ల కలిగే నష్టం); సరఫరా అంతరాయాలు, ధరల పెరుగుదల వల్ల కలిగే ఆర్థిక నష్టాలు; దౌత్యపరమైన చర్యలు, విదేశీ సాయం వంటి అదనపు ఖర్చులు. "అమెరికా రక్షణ శాఖ ఖర్చు చేసిన 38 బిలియన్ డాలర్లలో ఎక్కువ భాగం, యుద్ధంలో వాడేసిన మందుగుండు సామగ్రిని, నష్టపోయిన ఆయుధాలను మళ్లీ భర్తీ చేసుకోవడానికి ఖర్చు అయ్యింది. యుద్ధ విమానాల మోహరింపు, ఇంధనం ఖర్చు కూడా ఇందులో భాగంగా ఉంది. వాస్తవానికి యుద్ధం ప్రారంభమైన మొదట్లో ఘర్షణలు చాలా తీవ్రంగా జరిగాయి. ప్రస్తుతం తక్కువ తీవ్రతతో నామమాత్రంగా ఘర్షణలు జరుగుతున్నాయి. ఒకవేళ మే, జూన్? నెలల తరహాలోనే మళ్లీ ఘర్షణలు తీవ్రమైతే, అమెరికా అదనంగా నెలకు 2 బిలియన్? డాలర్లు (సుమారు రూ.19.182 కోట్లు) ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అదే ఈ ఘర్షణలు జులై నాటి తీవ్రతకు పెరిగితే ఆ ఖర్చు నెలకు 3 బిలియన్ డాలర్లు (సుమారు రూ.28,773 కోట్లు)కు చేరుతుంది. యుద్ధం తీవ్రత మరింత పెరిగితే ఆ ఖర్చులు ఇంకా పెరగవచ్చు. రక్షణ శాఖ మాకు అవసరమైన సమాచారాన్ని అందించకపోవడం వల్ల, ప్రభుత్వ డేటాబేస్లు, బహిరంగ నివేదికల ఆధారంగా ఈ అంచనాలు వేశాం" అని సీబీఓ పేర్కొంది. జూన్?లో ట్రంప్ ప్రభుత్వం 87.6 బిలియన్ డాలర్ల అదనపు నిధులు కోరింది.అందులో రక్షణ శాఖకు సంబంధించినవే 67.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇందులో ఇరాన్?తో యుద్ధానికి కేటాయించినవి 42.3 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇది సీబీఓ అంచా వేసిన ఖర్చు కంటే 10 శాతం ఎక్కువ కావడం గమనార్హం.క్షిపణి రక్షణ వ్యవస్థల వాడకం భారీగా పెరగడం వల్ల అమెరికా వద్ద మిస్సైల్స్? నిల్వలు భారీగా తగ్గిపోయే ప్రమాదం ఉందని సీబీఓ ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా సైన్యానికి ఇది ఇబ్బందికర పరిణామమేనని స్పష్టం చేసింది. ఇరాన్? వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం వల్ల హర్మూజ్? జలసంధి, ఎర్ర సముద్రం ద్వారా జరిగే చమురు, సహజవాయువు రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు, పెట్రోల్?, డీజిల్, జెట్ ఫ్యూయెల్? ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ ఇంధన ధరల పెరుగుదల వల్ల 2027 మొదటి త్రైమాసికంలో వినియోగ వస్తువుల ధరలు (పీసీఈ) ద్రవ్యోల్బణం మునుపటి అంచనాల కంటే 0.5 శాతం, కోర్ పీసీఈ ద్రవ్యోల్బణం 0.3 శాతం మేర పెరగవచ్చని భావిస్తున్నారు. ఈ ప్రభావం అమెరికా ట్రెజరీ వడ్డీ రేట్లపై కూడా పడే అవకాశం ఉందని, 2026లో మూడు నెలల ట్రెజరీ బిల్లు రేట్లు 0.2 శాతం వరకు పెరగవచ్చని సీబీఓ అంచనా వేసింది. అయితే దౌత్యపరమైన చర్యలు, విదేశీ సహాయానికి అయ్యే అదనపు ఖర్చులను ఇప్పుడే కచ్చితంగా అంచనా వేయలేమని, అది యుద్ధ ముగింపుపై ఆధారపడి ఉంటుందని సీబీఓ పేర్కొంది. ఏదేమైనా ఈ యుద్ధాలు త్వరగా ముగిసిపోతే తప్ప ప్రజలకు కాస్త ఉపశమనం లభించదు. ఆ దిశగా ప్రపంచ దేశాలు చొరవ తీసుకొని యుద్ధాలు జరిగే దేశాల మధ్య సంధి కుదిర్చి మరింత ఆర్థిక సంకోభంలోకి వెళ్ళకుండా చూడాలని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

## ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్బంగా అవగాహన కార్యక్రమం

పర్చూరు : సెప్టెంబర్ 16 ( ప్రజా వీక్షణం )

బుధవారం ఉదయం బాపట్ల జిల్లా పర్చూరు మండలంలోని ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న ఆకాశంలోని స్ట్రాటోస్పియర్లో ఓజోన్ పొర అనే నిర్మాణం ఉంటుందని, ఇది సూర్యకాంతి నుండి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి మనల్ని ఒక గొడుగులా నిరంతరం రక్షిస్తుందని, కానీ మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న వాతావరణ కాలుష్యం కారణంగా ఈ ఓజోన్ పొర దెబ్బతింటుందని, తద్వారా చర్మ క్యాన్సర్లు, కంటి శుక్లాలు, గుండె మరియు ఊపిరితిత్తుల సమస్యలు పెరిగే అవకాశం ఉందని,కావున దాన్ని తిరిగి మామూలు స్థితికి చేర్చే బాధ్యత మనందరిపై ఉందని, క్లోరో ఫ్లోరో కార్బన్ల రహిత ఓజోన్ ఫ్రెండ్లీ ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లనే కొనాలని,అంతేకాకుండా వాటిని రెగ్యులర్గా సర్వీస్ చేయించడం వలన హానికరమైన కెమికల్స్ వాతావరణంలోనికి విడుదల అవ్వకుండా ఉంటాయని, మనిషికి ఒక మోటార్ సైకిల్ చొప్పున వాడి వాతావరణ కాలుష్యాన్ని పెంచే దానికన్నా, వీలైనంత వరకు ప్రభుత్వ మరియు ఎలక్ట్రికల్ వాహనాలను వాడడం మంచిదని,ప్రతి ఒక్కరూ చెట్లను తుంచడం మాని పెంచడం అలవాటు చేసుకోవాలని,మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని సురక్షితంగా ఉంచితేనే మనందరం ఆరోగ్యంగా ఉంటామని, ప్రతి ఒక్కరూ సామాజికంగా బాధ్యతాయుతంగా మెలగాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకురాలు కే.నాగరాజా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కమిషన్ సమావేశంలో వేదికపై వైస్సార్సీపీ నేత,మండల పరిషత్ అధ్యక్షులు దేవినేని శంకరరావు కూర్చోవడం పైన తగిన చర్యలు తీసుకోవాలి!..

### నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం

చిలకలూరిపేట : సెప్టెంబర్ 16 ( ప్రజా వీక్షణం )

చిలకలూరిపేట,నాదెండ్ల, యడ్లపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో జరిగిన ఎన్నికలకమీషన్ డ్రాఫ్ట్ రోల్ పబ్లికేషన్ కార్యక్రమంలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు.చిలకలూరిపేట మండల పరిషత్ ఎన్నికల కమిషన్ సమావేశంలో వేదికపైన ఎంపీడీఓ స్థానంలో మండల పరిషత్ అధ్యక్షులు వైస్సార్సీపీ నేత దేవినేని శంకరరావును కూర్చోబెట్టడం సరికాదన్నారు,మండల పరిషత్ సమావేశానికి, ఎన్నికల కమీషన్ సమావేశానికి తేడా తెలియని వ్యక్తిని వేదిక పైన కూర్చోబెట్టడం తప్పు అన్నారు. సదరు విషయంపైన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు.కేవలం ఎన్నికల అధికారులు మాత్రమే వేదికపైన డిప్యూటీఎంపీడీఓ, ఏఓ కూర్చుంటే ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.అందరి సమక్షంలో వేదిక పైన దేవినేని శంకరరావు కూర్చొని ఉన్న సమయంలో అక్కడ ఉన్నఅధికారులు ఎటువంటి అభ్యంతరం వ్యక్తం చేయకపోవడం నిబంధనలు ఉల్లంగించడమే అని రావు సుబ్రహ్మణ్యం అన్నారు.జిల్లా కలెక్టర్ జరిగిన సంఘటన గురించి దర్యాప్తు జరిపించాలన్నారు.లేకుంటే రాష్ట్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేస్తామన్నారు.ప్రోటోకాల్ పాటించక పోవడం వలన అక్కడ ఉన్న అన్నీ రాజకీయ పార్టీల నేతల మనోభావాలు దెబ్బతీసినట్లు అవుతుంది అన్నారు.మండల,జిల్లా ప్రజా పరిషత్ 2026 సాధారణ ఎన్నికలు పోలింగ్ స్టేషన్లు ముసాయిదా జాబితా పరిశీలన సందర్భంగా నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు ఎంపీడీఓ లకు, సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలన్నారు.మండల పరిషత్ ప్రాదేశిక నియోజక సభ్యులు,జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక సభ్యులు ఎన్నిక కోసం విడుదల చేసిన డ్రాఫ్ట్ రోల్ సందేహాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు.చిలకలూరిపేట మండలంలో 42369 మొత్తం ఓటర్లు ఉండగా,56 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుకు ప్రతిపాదించారని, 757 పోలింగ్ స్టేషన్ల సగటు ఓటర్ల సంఖ్య నిర్ణయించారని తెలిపారు.నాదెండ్ల మండలంలో 53289 మొత్తం ఓటర్లు ఉండగా,63 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుకు ప్రతిపాదించారని,846 పోలింగ్ స్టేషన్ల సగటు ఓటర్ల సంఖ్య నిర్ణయించారని తెలిపారు.యడ్లపాడు మండలంలో 41009 మొత్తం ఓటర్లు ఉండగా,52 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుకు ప్రతిపాదించారని తెలిపారు.



## అమర ప్రసాద్ చర్యలు తీసుకోండి..

దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా విక్షణం

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్ పై రాసి నటువంటి కల్పిత నాయకుడు అంబేద్కర్, అనే పుస్తకం పబ్లిష్ కాకుండా ఆపాలని, అమర ప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు ఉప చట్టం, రాజా ద్రోహం కేసు పెట్టాలి నాయకులు కోరినారు. తెలంగాణ చౌరస్తాలో అమర ప్రసాద్,దిష్టిబొమ్మ దగ్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు హన్వాడ జమ్ములన్న,రాష్ట్ర నాయకులు దొబ్బలి అంజన్న, జిల్లా నాయకులు, కాలే రమేష్, సీనియర్ నాయకులు ధర్మపూర్ యాదయ్య, అల్లీపూర్ రాంచందర్, టంకర శ్రీను,కాలే యాదయ్య, హన్వాడ రాములు, రాజు, ఉస్కిలా రాజు, బి. రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి...

దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా విక్షణం

దేవరకద్ర మండల కేంద్రంలోని ఈనెల 22న జరిగే వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు. బుధవారం ఆయన వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను దేవరకద్ర మున్సిపాలిటీలో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం గుర్తించిన చెరువులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. నిమజ్జనానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.వినాయక విగ్రహాల నిమజ్జనం సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, భద్రతా చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులనుఆదేశించారు. నిమజ్జన ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపల్ కమిషనర్, నరేష్ బాబు, ఎం.పి.డి.ఓ, శ్రీనివాసరావు మున్సిపల్ చైర్మన్, దమయంతి గోవర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వైద్యులకు నాణ్యమైన చికిత్స అందించాలి

### దేవరకద్ర పి.హెచ్.సి ని పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్..

దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజావిక్షణం

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వైద్యాధికారులకు సూచించారు దేవరకద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పి.హెచ్.సి) ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పి.హెచ్.సి లోని వివిధ విభాగాలను సందర్శించి, ఆసుపత్రిల అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందిస్తున్న సేవలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో అదనపు కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, మందుల లభ్యత, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను కూడా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అనంతరం పి.హెచ్. సి ఆవరణలో టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రతిపాదిత స్థలం, అక్కడ చేపట్టాల్సిన నిర్మాణ పనులక సంబంధించిన వివరాలను అధికారులనుఅడిగితెలుసుకున్నారు అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఓటర్ లిస్టులో తప్పు ఒప్పులు, సవరణ వంటివి సక్రమంగా చేయాలన్నారు ఏమైనా తప్పు ఒప్పులు ఉంటే పార్టీ నాయకులు బిఎల్వోలు దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎం.పి.డి.ఓ, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.



## వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద కామన్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ..

దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా విక్షణం

నియోజకవర్గ పరిధిలో చిన్న చింతకుంట మండల పరిధిలోని బండర్ పల్లి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర బుధవారం పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ, విడుదల చేసిన పదిలక్షలనిధులతో కామన్ వర్క్ షెడ్ నిర్మాణం కోసం బిజెపి సీనియర్ నాయకులు నంబిరాజు,భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా మాజీ కార్యదర్శి మరియు సీనియర్ నాయకులు నంబిరాజు , మండల అధ్యక్షులు దశరథ్, మరియు బండారుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# పరిశోధనకు పట్టం.. ప్రతిభకు పురస్కారం

## ఏపీ నిట్ ఆచార్యులు డాక్టర్ రఫీ మహమ్మద్‌కు ప్రతిష్ఠాత్మక విశిష్ట ఇంజనీర్ అవార్డు

## రఫీ మహమ్మద్ ను అభినందించిన ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం)**

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) లోని మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న డాక్టర్ రఫీ మహమ్మద్ ప్రతిష్ఠాత్మక విశిష్ట ఇంజనీర్ (అకడమిక్స్) అవార్డు--2026 అందుకున్నారు. ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా), ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెంటర్ (ఐఈఐ-ఏపిఎస్సి) ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో 59వ ఇంజినీర్స్ డే అవార్డ్స్--2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా) ఏపీ స్టేట్ సెంటర్ చైర్మన్ ప్రొఫెసర్ , డాక్టర్ ఎం.ఎల్.ఎస్. దేవ కుమార్, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ హెచ్. సుదర్శన రావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పీఆర్ అండ్ ఆర్డీ విభాగం అదనపు కమిషనర్ (రిటైర్డ్) మల్లెల శివ ప్రసాద్ ఇమ్మీడియట్ పాస్ట్ చైర్మన్ డాక్టర్. సి.వి. శ్రీరామ్, గౌరవ కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఏ.వి. నరేష్ బాబు చేతులమీదుగా డాక్టర్ రఫీ మహహ్మద్ పురస్కారాన్ని అందుకున్నారు.ఇంజినీరింగ్ విద్య, బోధన, పరిశోధన, విద్యార్థులకు మార్గదర్శకత్వం, ఇంజినీరింగ్ రంగానికి అందిస్తున్న విశిష్ట సేవలను నిర్వాహకులు గుర్తించి ఆయనకు ఈ అవార్డును అందజేశారు. ఈ పురస్కారం ఆయన అకడమిక్ ప్రస్థానంలో మరో ప్రతిష్ఠాత్మక మైలురాయిగా నిలవనుంది. డాక్టర్ రఫీ మహమ్మద్ వెల్డింగ్ మెటలర్జీ, కారోషన్ సైన్స్, అధునాతన ఇంజినీరింగ్ మెటీరియల్స్ తదితర రంగాల్లో పరిశోధనలు చేస్తున్నారు. ముఖ్యంగా తుప్పును నిరోధించే పదార్థాలు, ఆధునిక వెల్డింగ్ సాంకేతికతలు, దేశ రక్షణ రంగానికి సంబంధించిన వ్యూహాత్మక అవసరాలకు ఉపయోగపడే అధునాతన పదార్థాల అభివృద్ధిపై ఆయన పరిశోధనలు చేస్తున్నారు. ఏపీ నిట్ లో దశాబ్దానికి పైగా విద్యా సేవలు అందిస్తున్న ఆయన బోధనతో పాటు పరిశోధన, విద్యార్థుల ప్రాజెక్టులకు మార్గదర్శకత్వం వంటి అంశాల్లో చురుకుగా పనిచేస్తున్నారు. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తూ, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.




అభినందనలు

అవార్డుగ్రహీత డాక్టర్ రఫీ మహమ్మద్ ను ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ జీబి వీరేష్ కుమార్, డాక్టర్ హిమబిందు ప్రత్యేకంగా అభినందించారు. ఇంజినీరింగ్ విద్యా రంగంలో నాణ్యమైన బోధన, పరిశోధన, విద్యార్థుల అభివృద్ధి, సమాజం, దేశ అవసరాలకు ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలపై ఆయన చూపుతున్న నిరంతర నిబద్ధతకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచిందని కొనియాడారు.

### డాక్టర్ రఫీ మహమ్మద్ విద్యాభ్యాసం, అవార్డులిలా...

ఈయన స్వస్థలం విశాఖపట్నం. బీటెక్, ఎంటెక్, పీహెచ్ డి కోర్సులను ఆంధ్ర విశ్వ విద్యాలయంలో పూర్తి చేశారు. 2016లో ఏపీ నిట్ లో అధ్యాపక వృత్తిని చేపట్టారు. మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా రెండు పర్యాయాలు సేవలందించారు. ప్రస్తుతం ఐఐఎం విశాఖపట్నం చాప్టర్ వైస్ ఛైర్మన్ గా సుదీర్ఘకాలం నుంచి కొనసాగుతున్నారు. 2018లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ వెల్డింగ్ నుంచి ఐ.టి మిర్చందాని మెమోరియల్ రీసెర్చ్ అవార్డును, అదే సంస్థ నుంచి వీనస్ వైర్స్ అవార్డులను అందుకున్నారు. 2023లో అసోసియేషన్ ఫర్ మెటీరియల్స్ ప్రొటెక్షన్ అండ్ పెర్ఫార్మన్స్ ఇండియా నుంచి కొరోషన్ అవెర్నేస్ అవార్డును, 2025 లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ మెటల్స్ (ఐఐఎం) నిర్వాహకుల నుంచి బెస్ట్ స్టూడెంట్స్ ఆపిలియేట్ చాప్టర్ అవార్డును అందుకున్నారు, ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజినీరింగ్ 2026 సంవత్సరానికి సీనియర్ ఇండివిడ్యువల్ మెంబర్‌గా ఎంపిక అయ్యారు.

# బ్రహ్మోస్‌తో దేవరకద్రకు కొత్త పారిశ్రామిక దశ తిరగబోతుంది..

**దేవరకద్ర 16 ప్రజా వి క్షణం**

బ్రహ్మోస్ తొ దేవరకద్ర కు కొత్త పారిశ్రామిక తో దశ తిరగబోతున్నది. దీనికోసం స్థానిక ఎమ్మెల్యే జిమ్మెర్ చొరవ.. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంతో రక్షణ రంగ ప్రాజెక్టుకు అడుగులు..యువతకు ఉద్యోగాలు.. ఎం ఎస్ ఎం ఈ లకు అవకాశాలు.. మౌలిక వసతులకు ఊతం..బ్రహ్మోస్ యూనిట్‌తో మారనున్న దేవరకద్ర పారిశ్రామిక ముఖచిత్రం..ఒకప్పుడు ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన దేవరకద్ర ప్రాంతం.. రక్షణ రంగ పారిశ్రామిక అభివృద్ధికి వేదికగా మారే దిశగా అడుగులు వేస్తోంది. దేవరకద్ర మండల పరిధిలో ప్రతిష్టాత్మక బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ ఏర్పాటుకు జరుగుతున్న ప్రక్రియ పూర్తయి తే.. ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగ అవకాశాలు, అనుబంధ పరిశ్రమలు, మౌలిక వసతులపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉంది.ఈ ప్రాజెక్టును దేవరకద్రకు తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జిమ్మెర్ ) చేసిన చొరవతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వం, కేంద్ర ప్రభుత్వంతో కొనసాగిస్తున్న సమన్వయం కీలక అంశాలుగా నిలుస్తున్నాయి. దేవరకద్రలో అందుబాటులో ఉన్న భూమి, రవాణా సౌకర్యాలు, హైదరాబాద్‌కు ఉన్న అనుసంధానాన్ని జిమ్మెర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా.. ముఖ్యమంత్రి స్థాయిలో ప్రాజెక్టుపై చొరవ తీసుకుని కేంద్రంతో సమన్వయం చేస్తున్నట్లు ప్రభుత్వ, మీడియా నివేదికలు వెల్లడిస్తున్నాయి.

### జిమ్మెర్ చొరవతో దేవరకద్ర వైపు ప్రాజెక్టు దృష్టి

దేవరకద్ర మండలంలోని చౌదర్‌పల్లి, బస్వాయిపల్లి, జీనుగురాల గ్రామాల పరిధిలో సుమారు 416.18 ఎకరాల భూమిని ప్రాజెక్టు కోసం గుర్తించినట్లు సమాచారం. భూమి లభ్యతతో పాటు జాతీయ రహదారి-44కు సమీపం, హైదరాబాద్ విమానాశ్రయానికి అనుసంధానం వంటి అంశాలు ఈ ప్రాంతానికి అనుకూలతలుగా భావిస్తున్నారు .స్థానికంగా భూమి లభ్యత, రవాణా సౌకర్యాలు, పారిశ్రామిక అవకాశాలను గుర్తించి ప్రాజెక్టును దేవరకద్రకు తీసుకురావాలన్న దిశలో జిమ్మెర్ చేసిన ప్రయత్నాలు.. రాష్ట్రస్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో మరింత ముందుకు సాగుతున్నాయి.

### వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలకు బాట..

బ్రహ్మోస్ యూనిట్ ఏర్పాటుతో దేవరకద్ర యువతకు రక్షణ తయారీ రంగంలో కొత్త అవకాశాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రాథమిక అంచనాల ప్రకారం 1,500 నుంచి 2,000 వరకు ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు ఏర్పడవచ్చని పలు నివేదికలు పేర్కొంటున్నాయి.ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ వంటి సాంకేతిక విద్యను అభ్యసించిన యువతకు తయారీ, టెక్నికల్, క్వాలిటీ కంట్రోల్ వంటి విభాగాల్లో అవకాశాలు లభించే అవకాశం ఉంది. అదే సమయంలో అడ్మినిస్ట్రేషన్, సెక్యూరిటీ, లాజిస్టిక్స్, నిర్వహణ, సేవా రంగాల్లో కూడా ఉపాధి అవకాశాలు పెరగవచ్చు.దీంతో ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వలస వెళ్లే స్థానిక యువతకు తమ ప్రాంతంలోనే కొత్త అవకాశాలు అందుబాటులోకి వచ్చే పరిస్థితి ఏర్పడవచ్చు.

### ఒక యూనిట్ కాదు.. అనుబంధ పరిశ్రమలకు కేంద్రంగా మారే అవకాశం..

ప్రధాన రక్షణ తయారీ యూనిట్ చుట్టూ అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందడం పారిశ్రామిక ప్రాజెక్టుల సాధారణ ప్రభావాల్లో ఒకటి. బ్రహ్మోస్ తయారీకి అవసరమైన విడిభాగాలు, సాంకేతిక సేవలు, ప్యాకేజింగ్, రవాణా, నిర్వహణ వంటి రంగాల్లో ఎం ఎస్ ఎం ఈ లు ఏర్పడే అవకాశం ఉంది.ఇవి దేవరకద్రతో పాటు ఉమ్మడి పాలమూరు ప్రాంతంలోని ఇతర మండలాలకు కూడా విస్తరించే అవకాశముంది. తద్వారా ప్రత్యక్ష ఉద్యోగాలతో పాటు పరోక్ష ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది.

### మౌలిక వసతులకు కొత్త ఊతం..

భారీ పరిశ్రమ ఏర్పాటుకు అనుగుణంగా రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా, కమ్యూనికేషన్, రవాణా వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం పెరగనుంది.బ్రహ్మోస్ యూనిట్ చుట్టూ పారిశ్రామిక కార్యకలాపాలు పెరిగితే అంతర్గత రహదారులు, విద్యుత్ సరఫరా, లాజిస్టిక్స్ నెట్‌వర్క్, కమ్యూనికేషన్ సదుపాయాల విస్తరణకు అవకాశాలు ఏర్పడతాయి. ఇది కేవలం ప్రాజెక్టు ప్రాంతానికే కాకుండా పరిసర గ్రామాల అభివృద్ధికి కూడా దోహదపడే అవకాశం ఉంది.

### స్థానిక వ్యాపారాలకు కొత్త మార్కెట్..

శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఉద్యోగులు, సాంకేతిక నిపుణులు, అనుబంధ సంస్థల సిబ్బంది రాకతో స్థానిక ఆర్థిక కార్యకలాపాలు పెరగవచ్చు.హోటళ్లు, రెస్టారెంట్లు, రవాణా, అద్దె గృహాలు, బ్యాంకింగ్, రిటైల్, విద్యా సంస్థలు, ఇతర సేవా రంగాలకు కొత్త మార్కెట్ ఏర్పడే అవకాశం ఉంది. దీంతో దేవరకద్ర పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాలు విస్తరించే అవకాశముంది.

### యువతకు నైపుణ్యాభివృద్ధికి అవకాశం..



బ్రహ్మోస్ వంటి రక్షణ రంగ ప్రాజెక్టు రావడం వల్ల స్థానిక యువతలో సాంకేతిక నైపుణ్యాలపై ఆసక్తి పెరిగే అవకాశం ఉంది. ఐటీఐలు, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించే అవకాశాలు కూడా పెరుగుతాయి.దీంతో చదువు నైపుణ్యం ఉద్యోగం స్థానిక ఉపాధి అనే కొత్త పారిశ్రామిక చక్రానికి దేవరకద్ర కేంద్రంగా మారే అవకాశం ఉంటుంది.రాష్ట్ర నాయకత్వం స్థానిక చొరవ కలిసిన ప్రాజెక్టు బ్రహ్మోస్ ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రంతో సమన్వయం చేస్తుండగా.స్థానికంగా దేవరకద్రకు ప్రాజెక్టును తీసుకురావడంలో ఎమ్మెల్యే జిమ్మెర్ చొరవ ప్రాధాన్యం సంతరించుకుంది.రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వం. స్థానిక స్థాయిలో ఎమ్మెల్యే జిమ్మెర్ చొరవ. రెండూ కలిసి ముందుకు సాగితే దేవరకద్రకు రక్షణ రంగ పరిశ్రమను తీసుకురావాలన్న లక్ష్యం మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉంది.బ్రహ్మోస్ యూనిట్ పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చి కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాతే దాని వాస్తవ ఉద్యోగ, పారిశ్రామిక, ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయగలిగినా.ప్రాజెక్టు ప్రక్రియ ముందుకు సాగడం మాత్రం దేవరకద్ర భవిష్యత్ పారిశ్రామిక అభివృద్ధిపై కొత్త చర్చకు తెరతీసింది.బ్రహ్మోస్ వస్తే.. మారేది ఒక యూనిట్ మాత్రమే కాదు..యువతకు అవకాశాలు, పరిశ్రమలకు ప్రోత్సాహం, వ్యాపారాలకు కొత్త మార్కెట్, మౌలిక వసతులకు ఊతంతో దేవరకద్ర ఆర్థిక ముఖచిత్రం మారే అవకాశం ఉంది.

# ఓబీసీ కమిటీల పునర్నిర్మాణానికి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం...

**దేవరకద్ర సెప్టెఓబర్ 16 ప్రజా విక్షణం**

జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, ఆదేశాల మేరకు, రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్, జోగులాంబ గద్వాల జిల్లా ఇంచార్జ్ టిసి శ్రీనివాసులు ముదిరాజ్, ఓ బి సి జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, ఆధ్వర్యంలో బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ కార్యాలయం లో ఓబీసీ కమిటీల పునర్నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తులు మరియు అర్హులైన నాయకుల పేర్ల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జిల్లా ఓబీసీ చైర్మన్ పదవికి దరఖాస్తులు మండలాల ఓబీసీ అధ్యక్షుల నియామకాలకు దరఖాస్తులు టౌన్ ఓబీసీ అధ్యక్షులు, టౌన్ కమిటీలు మండల, గ్రామ ఓబీసీ కమిటీల ఏర్పాటు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఓబీసీ కమిటీల పునర్నిర్మాణం జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలలో నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది అని నాయకులు తెలిపారు. అర్హులైన నాయకుల పేర్ల స్వీకరణ వంటి అంశాలకు సంబంధించి దరఖాస్తులు, ప్రతిపాదనలు స్వీకరించారు. ఓబీసీ వర్గాలను కాంగ్రెస్ పార్టీతో మరింతగా అనుసంధానం చేస్తూ, గ్రామస్థాయి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం అని నాయకులు అన్నారు. పటిష్టమైన ఓబీసీ కమిటీలతో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేద్దాం ఐక్యతతో ముందుకు వెలుదామని నాయకులు అన్నారు.సంఘటితంగా పార్టీ బలోపేతం కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యం ప్రతి పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, జిల్లా నాయకులు ఎల్లారెడ్డి, గౌస్, గణేష్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు డ్రస్సులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్..

**దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా విక్షణం**

మున్సిపాలి పరిధిలోని చౌదర్ పల్లి, గ్రామంలో బుధవారం పాఠశాల విద్యార్థులకు మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ మాధవి యుగేందర్ రెడ్డి, డ్రెస్సులు పంపిణీ చేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని భావితరాలకు బాటలు వేయాలని వారు కోరారు. పంపిణీ చేసిన డ్రస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మార్కెట్ కమిటీ సభ్యులు హనుమంతు రెడ్డి, ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.



# వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

## -- వినాయకుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నదానం

**బాలానగర్: సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం)**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయకనగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. వినాయకనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రతిష్ఠించిన శ్రీ విఘ్నేశ్వర స్వామివారికి ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో హారతి సమర్పించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా అన్నప్రసాదం అందజేశారు. ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని అన్నారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సుఖసంతోషాలు, సిరిసంపదలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించి, ప్రజలకు శుభాలను ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు.కాలనీ సంక్షేమం, ప్రజల ఐక్యత, సామాజిక సేవా కార్యక్రమాలకు వినాయకనగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు, సమాజహితం కోసం సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రత్యేక పూజలు, హారతులతో పాటు అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వినాయకనగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
17 గురువారం సెప్టెంబర్ 2026
5
www.prajaveekshanam.in

# ప్రజాసేవకు "నవ లిమిటెడ్" ముందుండడం అభినందనీయం

- జిల్లా విద్యాశాఖ చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ టి.రామారావు

- నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'కంటి' అద్దాల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 16(ప్రజా వీక్షణం):

విద్యాభివృద్ధికి "నవ లిమిటెడ్" సహకారం మరువలేనిదని జిల్లా విద్యాశాఖ చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ టి.రామారావు అన్నారు. పాల్వంచ నవ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా పాల్వంచ ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం పాత పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ టి.రామారావు పాల్గొని మాట్లాడారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి 'నవ లిమిటెడ్' చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం సి ఎస్ ఆర్ హెడ్ డి.సుధాకర్ మాట్లాడుతూ నవ లిమిటెడ్ చేస్తున్న ఆరోగ్యం విద్యా జీవనోపాధి కార్యక్రమాలు వివరించారు. గత నెలలో ప్రభుత్వ పాఠశాలలలో నవ లిమిటెడ్ ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల వైద్య శిబిరంలో 1400 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా 170 మందికి ఉచితంగా మందులు పంపిన తర్వాత కంటిఅద్దాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సివిల్ హెడ్ పి.గోపాలకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యారాలు ఎస్.ప్రభావతి, ఇతర పాఠశాలల టీచింగ్ సిబ్బంది, సిఎస్ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఓటర్ల జాబితాకు నాయకులు సహకరించాలి..

జిల్లా అదనపు మధుసూదన్ నాయక్..

దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా విక్షణం

76--దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి నోటీసుల పంపిణీ, వాటిపై విచారణల నిర్వహణ ప్రక్రియపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, 76--దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం ఈఆర్ఓ మధుసూదన్ నాయక్ బుధవారం దేవరకద్ర తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణలో భాగంగా సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వాటిని నిర్ణీత విధంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు హాజరై తమకు సంబంధించిన వివరాలు, అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం విచారణ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు.నోటీసుల పంపిణీ లేదా విచారణల నిర్వహణ సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు గుర్తించే సమస్యలు, ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఓటర్లు విచారణలకు హాజరై తమ వివరాలను సమర్పించేలా అవగాహన కల్పించి, ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు అధికారులకు సహకరించాలని సూచించారు.ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నోటీసుల పంపిణీ, విచారణలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేలా అన్ని వర్గాలు సహకరించాలని అదనపు కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో దేవరకద్ర తహసీల్దార్, ఎఈఆర్ఓ, దేవరకద్ర మున్సిపల్ కమిషనర్, ఎం.పి.డి.ఓ, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎస్సై భాస్కర్ రెడ్డిని సన్మానించిన బిజెపి నాయకులు..

దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా విక్షణం

దేవరకద్ర ఎస్సై భాస్కర్ రెడ్డి, జన్మదినం సందర్భంగా బుధవారం బిజెపి నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి, మీ సారథ్యంలో ఫ్రెండ్లీ పోలీస్ కి మారుపేరుగా నిలవాలని ఆకాంక్షించిన జిల్లా మాజీ కార్యదర్శి కొత్త కాపు నారాయణరెడ్డి, మరియు సీనియర్ నాయకులు నాగిరెడ్డి, సత్యనారాయణ గోవింద్, నరేష్ కుమార్, రాజు,




# ఇంజనీర్స్ డే సందర్భంగా పంచాయతీరాజ్ ఇంజనీర్‌కు ఘన సత్కారం

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 16, (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ ఉదగిరి వేణుగోపాలరావుకు మంగళవారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఇంజినీర్స్ డేని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ తాడేపల్లిగూడెం అధ్యక్షులు ఆలపాటి కృష్ణకుమార్, కార్యదర్శి ముత్తా శ్రీధర్ గుప్తా, ట్రెజరర్ పులవర్తి సాయి ప్రసాద్, జోన్ చైర్మన్ పసుమర్తి అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ రంగంలో విశిష్ట సేవలందించిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకున్నారు. సమాజ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఇంజనీర్లు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ, భవనాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధిలో పంచాయతీరాజ్ ఇంజనీర్ల కృషి ప్రశంసనీయమని కితాబిచ్చారు.




# ప్రతి ఇంటా దీపం.. స్వచ్ఛతకు సంకల్పం

స్వచ్ఛతా హి సేవలో పట్టణ ప్రజానీకం భాగస్వాములు కావాలి

పట్టణ ప్రజలకు కమిషనర్ ఏసుబాబు పిలుపు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం)

ప్రతి ఇంటా దీపం.. స్వచ్ఛతకు సంకల్పమని, స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పట్టణ ప్రజానీకం భాగస్వాములు కావాలని పురపాలక సంఘం స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఎం.ఏసుబాబు పిలుపునిచ్చారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ ఈ నెల 17న రాత్రి 7 గంటలకు పట్టణంలోని ప్రతి ఇంట్లో క్యాండిల్ లేదా దీపం వెలిగించి స్వచ్ఛత పట్ల తమ సంకల్పాన్ని చాటాలని కోరారు. స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని ప్రతి పౌరుడిలో నింపడంతో పాటు పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని కమిషనర్ తెలిపారు. పట్టణంలోని ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఇంట్లో దీపం.. ప్రతి మనసులో స్వచ్ఛతా సంకల్పం.. పరిశుభ్రమైన తాడేపల్లిగూడెం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలి" అనే సందేశంతో పట్టణ ప్రజలంతా స్వచ్ఛతా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



# బాపట్ల రూరల్ నూతన ఎస్సైగా చంద్రశేఖర్ బాధ్యతల స్వీకరణ

బాపట్ల : సెప్టెంబర్ 16 ( ప్రజా వీక్షణం )

బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....రూరల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నేరాల నియంత్రణ,అసాంఘిక కార్యకలాపాలపై నిఘా,ప్రజలకు భద్రత కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.టి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. పచ్చని వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు దాతల సేవాభావం తోడైతే పాఠశాలల రూపురేఖలు మరింతగా మారుతాయని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, కూటమి నాయకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# బండి మల్లికార్జునరావుపై కంచికచర్ల పోలీస్ వారు ఎఫ్ఐఆర్‌కు నిరసనగా న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణ.

నందిగామ, సెప్టెంబర్ 16: (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో నందిగామ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండి మల్లికార్జునరావుపై కంచికచర్ల పోలీసులు అక్రమంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వచ్చిన సమాచారంపై నందిగామ న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నిరసనగా సెప్టెంబర్ 15, 2026న కోర్టు విధులను బహిష్కరించాలని నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు.బండి మల్లికార్జునరావు సీనియర్ న్యాయవాదిగా, నందిగామ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులుగా న్యాయవాదుల సంక్షేమం, న్యాయ పరిరక్షణ కోసం సేవలందించారని న్యాయవాదులు పేర్కొన్నారు. ఆయనపై కంచికచర్ల పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్, వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారున్యాయవాది పై పోలీసులుఅక్రమంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వ్యవహరించే తీరులో నిబంధనలు, న్యాయపరమైన ప్రక్రియలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ అంశంపై న్యాయవాదుల ఐక్యతను చాటుతూ కోర్టు విధుల బహిష్కరణకు న్యాయవాదులు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారునందిగామ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరియు ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు



# విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

నారా లోకేష్ నేతృత్వంలో విద్యారంగానికి మహర్దశ దాతల సేవలు

అభినందనీయం: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

చందర్లపాడు సెప్టెంబర్ 16 ప్రజా వీక్షణం

చందర్లపాడు విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో అనేక సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.చందర్లపాడు మండలం కోనాయపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రూ.3.50 లక్షల వ్యయంతో దాత డాక్టర్ ప్రియాంక సుబ్బారావు సహకారంతో నిర్మించిన 'చేకూరి హేమలత' నూతన భోజనశాలను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల కోసం భోజనశాల నిర్మాణానికి సహకరించిన డాక్టర్ ప్రియాంక సుబ్బారావును అభినందించారు. సమాజం నుంచి పొందిన దానిని తిరిగి సమాజానికి అందించాలనే సేవాభావంతో దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని, దాతలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు, పాఠశాలలు, గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.మొక్క నాటడం కాదు.. బాధ్యతను నాటాలి పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. పచ్చని వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు దాతల సేవాభావం తోడైతే పాఠశాలల రూపురేఖలు మరింతగా మారుతాయని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, కూటమి నాయకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# ఎస్సై భాస్కర్ రెడ్డిని సన్మానించిన కురువ యాదవ సంఘం నాయకులు..

దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా విక్షణం

దేవరకద్ర ఎస్సై భాస్కర్ రెడ్డి, జన్మదినం సందర్భంగా బుధవారం కురువ యాదవ సంఘం నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి, మీ సారథ్యంలో ఫ్రెండ్లీ పోలీస్ కి మారుపేరుగా నిలవాలని నాయకులు ఆకాంక్షించరు.



# బతుకమ్మ దారిలో విచ్చలవిడిగా చెత్త.. ఆడపడుచులకు తీవ్ర ఇబ్బందులు

-- పండుగ సాగే మార్గంలోనే చెత్తకుప్పలు, పాడైపోయిన సోఫాలు.. మూత్ర విసర్జనతో అపరిశుభ్ర వాతావరణం

-- వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టాలని స్థానికుల డిమాండ్...

బాలానగర్ : సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు జరుగుతున్న వేళ.. బతుకమ్మలు నిర్వహించే దారుల్లో అపరిశుభ్రత నెలకొనడం పట్ల స్థానికులు తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయిన్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్, పైప్‌లైన్ సమీపంలోని బతుకమ్మ కుంటకు వెళ్లే దారిలో ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం, పాడైపోయిన సోఫా సెట్లు, పనికిరాని వస్తువులు, ఇతర వ్యర్థాలను పడేయడంతో మార్గం మొత్తం అపరిశుభ్రంగా మారిందని స్థానికులు వాపోతున్నారు.

-- బతుకమ్మ దారిలోనే చెత్తకుప్పలు...........

తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగలో మహిళలు పూలతో బతుకమ్మలను పేర్చి, వాటిని ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులు, కుంటల వద్ద నిమజ్జనం చేయడం ఆనవాయితీ. అలాంటి పవిత్రమైన కార్యక్రమం జరిగే బతుకమ్మ కుంట మార్గంలోనే చెత్తను ఇష్టారాజ్యంగా పడేయడం సంస్కృతిని, పండుగ పవిత్రతను అవమానపరిచే చర్యగా స్థానికులు అభివర్ణిస్తున్నారు. చెత్తతో పాటు పాడైపోయిన ఫర్నిచర్, సోఫాలు, ఇతర వ్యర్థాలు పేరుకుపోవడంతో నడిచేందుకు కూడా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఈ మార్గంలో వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

-- మహిళలకు మరింత ఇబ్బందికర పరిస్థితి...........

చెత్త పేరుకుపోయిన ప్రాంతంలో కొందరు బహిరంగంగా మూత్ర విసర్జన చేయడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన, అపరిశుభ్రత కారణంగా మహిళలు ఆ మార్గంలో నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. బతుకమ్మ పండుగలో మహిళలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించే ప్రాంతంలో కనీస పారిశుధ్య చర్యలు లేకపోవడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

-- అధికారులు వెంటనే స్పందించాలి........

పండుగ రోజుల్లో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి బతుకమ్మ కుంటకు వెళ్లే మార్గాన్ని పూర్తిగా శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు. పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు పాడైపోయిన ఫర్నిచర్, ఇతర వ్యర్థాలను కూడా అక్కడి నుంచి తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. పండుగ పూర్తయ్యే వరకు ఈ ప్రాంతంలో



ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి నిరంతరం శుభ్రతను పర్యవేక్షించాలని కోరుతున్నారు. అవసరమైన చోట చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి, వ్యర్థాలను రోడ్లపై పడేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు.

-- ప్రధాన రోడ్డు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.........

చెత్త వేస్తున్న ప్రాంతాల్లో 'ఇక్కడ చెత్త వేయరాదు', 'బతుకమ్మ దారి -- పరిశుభ్రంగా ఉంచండి' వంటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. బహిరంగ మూత్ర విసర్జనకు అడ్డుకట్ట వేసేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా యువత, ఉత్సవ కమిటీల భాగస్వామ్యం అవసరం బతుకమ్మ ఉత్సవ కమిటీలు, స్థానిక యువజన సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాలు కూడా పారిశుధ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని స్థానికులు కోరుతున్నారు. పండుగ రోజుల్లో బతుకమ్మ దారిలో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించడం, సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవచ్చని పేర్కొన్నారు.

-- "బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక.....

బతుకమ్మలు వెళ్లే దారే చెత్తకుప్పగా మారితే అది మనందరికీ అవమానం. అధికారులు తక్షణమే స్పందించి మార్గాన్ని శుభ్రం చేసి, పండుగ రోజులలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలి" అని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.మన సంస్కృతిని గౌరవించడం ఎంత ముఖ్యమో.. పండుగ జరిగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా అంతే ముఖ్యమని స్థానికులు పేర్కొంటున్నారు.

# ఇంటలిజెన్స్ ఏఎస్ఐగా తిరుపతయ్య బాధ్యతల స్వీకరణ..



దేవరకద్ర 16 ప్రజా విక్షణం

ఇంటలిజెన్స్ ఏ ఎస్ఐ గా బుధవారం నూతన బాధ్యతలు చేపట్టిన తిరుపతయ్యకు ప్రత్యేక అభినందనలు, నూతన బాధ్యతలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, వీధి నిర్వహణలో అంకిత భావంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నారు.

# నిర్వాసిత రైతులకు యూరియా ఎందుకు ఇవ్వడం లేదు?

- కూటమి ప్రభుత్వంపై కుక్కునూరు వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ ధ్వజం

కుక్కునూరు, సెప్టెంబర్ 16:(ప్రజా వీక్షణం)



పోలవరం ముంపు మండలాలైన కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని నిర్వాసిత రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ప్రతిపక్ష పార్టీ అయినా వైస్సార్సీపీ కుక్కునూరు మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ ప్రాంతాల్లో అన్నదాతలు ఎంతో కష్టపడి పత్తి, మిర్చి వంటి వాణిజ్య పంటలను సాగు చేసుకుంటున్నప్పటికీ, వారికి అత్యంత కీలకమైన యూరి యాను అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు.ఎరువుల కోసం వెళ్లిన రైతులను అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా, "మీకు ముంపు పరిహారం ఇచ్చాం కదా, మళ్లీ యూరియా ఎందుకు?" అంటూ నిరాకరించడం అత్యంత దుర్మార్గమని, ఇది రైతులపై ప్రభుత్వం కక్ష కట్టిందనడానికి నిదర్శనమని రాజేష్ ధ్వజమెత్తారు. గత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని, అప్పట్లో ఏ రైతు ఏది అడిగినా సరే అది నేరుగా వారి ఇంటి వద్దకే చేరేదని ఆయన గుర్తుచేశారు. కానీ, నేడు కూటమి పాలనలో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒక్క యూరియా బస్తా కోసం రైతులు రోజుల తరబడి సొసైటీల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.సకాలంలో యూరియా అందకపోతే పంటలు ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ఈ పరిస్థితుల్లో అప్పులపాలైన రైతులు తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తన కక్షసాధింపు ధోరణిని వీడి, తక్షణమే స్పందించి కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ప్రతి రైతుకూ అవసరమైన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం ఇదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే, స్థానిక రైతులందరినీ ఏకం చేసి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున భవిష్యత్తులో ఉద్యమిస్తామని, తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన గట్టిగా హెచ్చరించారు.

# జంగారెడ్డిగూడెంలో నేత్రపర్వంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి అన్న సమారాధన...





## 1800 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ!

జంగారెడ్డిగూడెంసెప్టెంబర్ 16(ప్రజా వీక్షణం):

హిందూ ధర్మ ప్రచారం, సనాతన సంప్రదాయాల పరిరక్షణ మరియు హిందువుల ఐక్యతే ధ్యేయంగా జంగారెడ్డిగూడెంలో ఆధ్యాత్మిక కార్యక్ర మాలు అంబరాన్ని అంటుతు న్నాయి. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూ డెం అశ్వరావుపేట రోడ్డులోని హైస్కూ ల్ వద్ద వేంచేసి ఉన్న మహిమా న్వితుడైన శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి సన్నిధిలో ప్రతి బుధవారం నిర్వహించే భారీ అన్న సమారాధన ఈ వారం మరింత వైభవంగా, నేత్రపర్వం గా జరిగింది. భగవంతుని కృపతో హిందూ ధర్మం వర్ధిల్లాలని, హిందువు లంతా ఐక్యమత్యంతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రతి వారం క్రమం తప్పకుండా నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని, విశేషంగా ఈరోజు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి దివ్య ఆశీస్సులతో జంగారెడ్డిగూడెం మహిళా భక్త బృంద ం ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ పఠనం ఘనంగా నిర్వహి ంచారు. మహిళా భక్తులు భక్తిపారవశ్యంతో చేసిన నామస్మరణతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.ప్రతి వారం మాదిరిగానే ఈ బుధవారం కూడా స్వామివారి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. స్వామివారి భక్తులందరికీ సుపరిచితులు, జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు అయిన కీర్తిశేషులు నడిపల్లి సత్యనారాయణ (NS) మరియు నాగమణి జ్ఞాపకార్థం, వారి ముద్దుల కుమారుడైన నడిపల్లి సతీష్ కుమార్ దంపతుల ఉదార సహకారంతో ఈరో జు సుమారు 1800 మంది భక్తులకు మహా అన్నదానం అందించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక నిస్వార్థ స్వచ్ఛంద సేవ అన్నప్రసాద వితరణ కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ... ఇలా ప్రతి బుధవారం భక్తులకు అన్నప్రసాదము అందించే మహా అదృష్టాన్ని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మా అందరికీ కల్పించారని, ఇంతమందికి ప్రతివారం అన్నదానం చేసే ఈ అవకాశం మా కమిటీకి, మా కుటుంబాలకు గత జన్మలో చేసుకున్న అదృష్టము మరియు పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు.ఈ ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్రమంలో కానూరి గంగాధరరావు, శ్రీధరాల శ్రీనివాస వెంకట గంగాధర్, చల్ల వరప్రసాద్, కోటగిరి లక్ష్మీప్రసన్న, చెన్నూరి శివాజీ కృష్ణ, ర్యాలీ వెంకటాచారి, అచ్చారావు తదితరులు పాల్గొని భక్తులకు స్వయంగా దగ్గరుండి అన్నప్రసాదాలు అందించి, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయవంతం చేశారు.

# భక్తులకు అన్నదానం..

దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజావిక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక తీగలప్పకట్ట వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఈర నాగులు హనుమంతు దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఉమా రాజు పాల్గొన్నారు. భక్తులు కూడా అన్నదాన కార్యక్రమాన్ని సద్విని చేసుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు అర్థమయ్యే విద్యా బోధన చేయాలి.

## జిల్లా కలెక్టర్ కె.హరిత..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వం పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు.జిల్లాలోని కాగజ్ నగర్ మండలం గన్నారంలో గల తెలంగాణ మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను ఆకసికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు పట్టిక, వంటశాల, సరుకుల నిల్వ గది, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో పఠనా సామర్థ్యాన్ని నిర్వహించి వారికి అర్థమయ్యే రీతిలో పాటలను బోధించాలని, విద్యార్థులు 100 శాతం గురుకులంలో ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని, గురుకుల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ సమయపాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ రక్షణ చట్టం కోసం పార్లమెంట్‌లో చర్చించాలి



ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం న్యూస్)

బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తు న్న హమారా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన ప్రతిపాదించిన పుస్తక ఆవిష్కరణను నిలిపివేయాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకు లు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్మాదాసి సురేష్ కోరారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతిపత్రం అందజేశారు.అంబేద్కర్‌ను అవమానిం చే వ్యాఖ్యలు, విగ్రహాల ధ్వంసం వంటి ఘటనలను అరికట్టేందుకు అంబేద్కర్ రక్షణ చట్టం తీసుకురావ డానికి పార్లమెంట్‌లో బిల్లు కోసం చర్చించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ అంశా న్ని ముఖ్యమంత్రి, డీజీపీ దృష్టికి తీసుకెళ్లి శాంతిభద్ర తలకు విఘాతం కలగకుం డా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిద్దిరాజ్ యాదవ్, కేడల ప్రసాద్, అంకూస్ రవికు మార్, మైదం జయపాల్, స్వామి తదితరులు పాల్గొ న్నారు.

# ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి....

## చిన్నారుల తొలి దశ అభ్యాసమే భవిష్యత్తుకు బలమైన పునాది: సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్....

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం న్యూస్ )

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలం గుంట్లపేట్ గ్రామంలోని ప్రీ–ప్రైమరీ పాఠశాలను ఆయన సందర్శించారు. చిన్నారుల తొలి విద్యా దశను నిర్లక్ష్యం చేయకుండా, ప్రీ–ప్రైమరీ స్థాయి నుంచే నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఉందని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులకు అందుతున్న విద్యా బోధన, అభ్యసన విధానాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల జీవితంలో తొలి ఐదేళ్లు అత్యంత కీలకమైన దశ అని, ఈ సమయంలో అందించే విద్య వారి భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. ప్రీ–ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు చిన్నారులతో ప్రేమ, ఆప్యాయత, ఓర్పుతో వ్యవహరిస్తూ ఆటలు, కథలు, పాటలు, సంభాషణలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా విద్యను అందించాలని సూచించారు. ప్రతి చిన్నారిలో దాగి ఉన్న ప్రత్యేక ప్రతిభను గుర్తించి, వారి సంపూర్ణ మానసిక, సామాజిక, విద్యా వికాసానికి కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో చిన్నారులకు అందిస్తున్న విద్యాబోధన పట్ల ప్రకాశ్ హర్షం వ్యక్తం చేసి, ఇన్‌స్ట్రక్టర్లను అభినందించారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించడంతో పాటు, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. చిన్నారుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యే బలమైన పునాది కావడంతో, ప్రీ–ప్రైమరీ విద్యపై మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.




# హమారా ప్రసాద్ ను అరెస్టు చేయండి

## - ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్

## - జిల్లా ఎస్పీకి ఫిర్యాదు పత్రం

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 16(ప్రజా వీక్షణం):

ఎన్నో సేవలందించి అన్ని వర్గాల ప్రజల గుండెల్లో నిలిచిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానపరుస్తూ భారత రాజ్యాంగాన్ని అవహేళన చేసిన హమారా ప్రసాద్(ఆవారా ప్రసాద్)ను వెంటనే అరెస్ట్ చేయాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్ చేశారు. భారతరత్న అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను చేసిన హిందూ మతతత్వ ఉగ్రవాది హమారా ప్రసాద్(ఆవారా ప్రసాద్)ను వెంటనే అరెస్ట్ చేయాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు బుధవారం ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పై హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సహించరానిదన్నారు. హిందూ మతతత్వ ఉగ్రవాదులతో కుమ్మక్కై డబ్బులకు లొంగిపోయి మత విద్వేషాలకు కులవిద్వేషాలకు వేర్పాటువాదానికి హింసకాండకు దోహదపడుతున్న దుర్మార్గుడు హమారా ప్రసాద్ ను యుఏపిఏ చట్టం కింద అరెస్టు చేసి యావజ్జీవ కారాగార శిక్షను విధించాలని డిమాండ్ చేశారు. ఈనెల 18వ తేదీన రిలీజ్ చేస్తానన్న కల్పిత అంబేద్కర్ పుస్తకాన్ని రిలీజ్ కాకుండా నిరోధించాలని తద్వారా దేశ సమైక్యతకు సమగ్రతకు శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం తలపెట్టిన కొత్తగూడెం బంద్ ను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలియజేశారు. తొలుత అంబేద్కర్ సెంటర్ (పోస్ట్ ఆఫీస్ సెంటర్ )వద్ద గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులందరూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతేగాక ఫిర్యాదు మెమోరాండమును అంబేద్కర్ విగ్రహానికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జెబి శౌరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంతోటి పాల్, అభ్యుదయ వాది సామాజిక వాది అంబేద్కర్ పూలే వాది మల్లెల రామనాథం, తెలంగాణ ఉద్యమ యోధులు రాష్ట్ర మైనార్టీ నాయకులు సయ్యద్ రషీద్, టిఈఏఎం రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్, కో కన్వీనర్ శెట్టి కమలాకర్, ప్రముఖ అంబేద్కర్ వాది న్యాయవాది మారపాక రమేష్, అంబేద్కర్ వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పి.సురేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మోదుగు జోగారావు, జిల్లా మైనారిటీ నాయకులు సల్మాన్ ఖాన్ తోత, జిల్లా మాల మహానాడు నాయకులు సల్లం శంకర్, తిరుపతి, ప్రభాకర్,పురుషోత్తం, రాజేశ్వరరావు, భారత రత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా నాయకురాళ్లు బడికల పుష్పలత, కరీష రత్నకుమారి, కొదురుపాక మీనాక్షి, జోగు రమాదేవి, యువ నాయకులు రత్న, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మద్దెల ఆదర్శ్, కేదాసి కిరణ్, అప్రయిమ్ చింటూ, సుమన్, అఖిల్, శివ తదితరులు పాల్గొన్నారు.



# నందిగామకు రూ.22 కోట్లకు పైగా అభివృద్ధి పనులు

## రూ.3 కోట్లతో నూతన మున్సిపల్ కార్యాలయం.. 15 కి.మీ.కు పైగా సీసీ రోడ్లు

నందిగామ, సెప్టెంబర్ 16: (ప్రజా వీక్షణం )

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో రూ.22 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి పనులు టెండర్ దశకు చేరుకున్నాయని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. మున్సిపల్ అధికారులు బుధవారం పనుల వివరాలను ఆమెకు అందజేశారు .రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్టీ నం.1067 ద్వారా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హామ్ ) కింద నందిగామ మున్సిపాలిటీకి రూ.19 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో సుమారు రూ.3 కోట్లతో నూతన మున్సిపల్ కార్యాలయ భవనం, పట్టణంలోని వివిధ వార్డుల్లో 15 కి.మీ.కు పైగా సీసీ రోడ్లు నిర్మించనున్నారు. గాంధీ సెంటర్ నుంచి రామన్నపేట మార్గంలో సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.రైతుపేటలోని గోవర్ధన్ గార్డెన్స్‌లో అర ఎకరంనందిగామకు రూ.22 కోట్లకు పైగా అభివృద్ధి పనులురూ.3 కోట్లతో నూతన మున్సిపల్ కార్యాలయం.. 15 కి.మీ.కు పైగా సీసీ రోడ్లు నందిగామ, సెప్టెంబర్ 16: నందిగామ పట్టణంలో రూ.22 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి పనులు టెండర్ దశకు చేరుకున్నాయని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. మున్సిపల్ అధికారులు బుధవారం పనుల వివరాలను ఆమెకు అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్టీ నం.1067 ద్వారా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హామ్ ) కింద నందిగామ మున్సిపాలిటీకి రూ.19 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో సుమారు రూ.3 కోట్లతో నూతన మున్సిపల్ కార్యాలయ భవనం, పట్టణంలోని వివిధ వార్డుల్లో 15 కి.మీ.కు పైగా సీసీ రోడ్లు నిర్మించనున్నారు. గాంధీ సెంటర్ నుంచి రామన్నపేట మార్గంలో సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.రైతుపేటలోని గోవర్ధన్ గార్డెన్స్‌లో అర ఎకరం విస్తీర్ణంలో పబ్లిక్ పార్క్ ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలో తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు నూతన పంపింగ్ పైప్‌లైన్లు, మునేరు వద్ద కొత్త బోర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఇక 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3.40 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు తదితర పనులు కూడా టెండర్ దశలో ఉన్నాయని సౌమ్య వెల్లడించారు. హామ్ కింద చేపట్టే పనులకు టెండర్లు పూర్తయ్యాయని, ఈ నెల 22న టెండర్లు తెరవనున్నట్లు తెలిపారు.నందిగామ పట్టణ సమగ్రాభివృద్ధికి మంజూరైన పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసేలా పర్యవేక్షిస్తానని సౌమ్య తెలిపారు. అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. విస్తీర్ణంలో పబ్లిక్ పార్క్



ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలో తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు నూతన పంపింగ్ పైప్‌లైన్లు, మునేరు వద్ద కొత్త బోర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఇక 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3.40 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు తదితర పనులు కూడా టెండర్ దశలో ఉన్నాయని సౌమ్య వెల్లడించారు. హామ్ కింద చేపట్టే పనులకు టెండర్లు పూర్తయ్యాయని, ఈ నెల 22న టెండర్లు తెరవనున్నట్లు తెలిపారు.నందిగామ పట్టణ సమగ్రాభివృద్ధికి మంజూరైన పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసేలా పర్యవేక్షిస్తానని సౌమ్య తెలిపారు. అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# వన సంరక్షణ సమితులకు షేరింగ్ అమౌంట్ చెక్కుల పంపిణీ

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపు

పోలవరం నియోజకవర్గం సెప్టెంబర్ 16(ప్రజా వీక్షణం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, అడవులను రక్షించేందుకు కృషి చేస్తున్న వన సంరక్షణ సమితులకు ప్రభుత్వం అందించే షేరింగ్ అమౌంట్ చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా మరియు ఘనంగా బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి, సంబంధిత వన సంరక్షణ సమితుల అధ్యక్షులకు చెక్కులను తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ ఆర్థిక సహాయ పంపిణీ కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లి మండలంలోని కనకాపురం, జిల్లెల్లగూడెం మరియు బుట్టాయిగూడెం మండలంలోని వెలుతురువారిగూడెం వన సంరక్షణ సమితుల అధ్యక్షులకు షేరింగ్ అమౌంట్‌కు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ... అటవీ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు అడవుల సంరక్షణలో వన సంరక్షణ సమితులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. అడవులను కంటికి రెప్పలా కాపాడుతూ, రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్క పౌరుడూ బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అటవీ సంరక్షణ కోసం అందిస్తున్న సంక్షేమ, ఆర్థిక సహకారాన్ని సద్వినియోగం చేసుకుని, అడవుల అభివృద్ధికి మరింత అంకితభావంతో కృషి చేయాలని ఆయన సూచించారు. చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కనకాపురం ఎంపీయూపీ పాఠశాలను సందర్శించారు. అక్కడ పాఠశాల విద్యార్థులతో



కలిసి ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను, మొక్కల సంరక్షణ వల్ల కలిగే దీర్ఘకాలిక లాభాలను వివరించి వారిలో అవగాహన కల్పించారు. నేడు మనం నాటిన ప్రతి చిన్న మొక్కను కంటికి రెప్పలా సంరక్షించి, రేపటి భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాల్సిన నైతిక బాధ్యత మన అందరిపై ఉందని ఆయన ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి పి. సందీప్ రెడ్డి, సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ వెంకట సుబ్బయ్య, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దుర్గా కుమార్, ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ పొట్ట రామారావు, ఇతర అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే కూటమి నాయకులు ఉండవల్లి సోమసుందరం, బండారు అనిల్ కుమార్, సుంకవల్లి సాయి, నాలి శ్రీనివాస్, రూపా సత్యనారాయణ, కొప్పుల శ్రీకాంత్, సొంటి రామకృష్ణ, పద్దం వెంకటకృష్ణ, కుంజా రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, గంటసాల అచ్యుతరామారావు, చిర్రి నాగరాజు, సిరిబత్తుల స్వామి, మందపాటి సూర్య, రాయి సుబ్బారావు, వనమా రాంబాబు, గణేష్ తదితరులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో విద్యార్థుల ప్రతిభ..



## ఇంధన భవిష్యత్తుపై విద్యార్థుల శాస్త్రీయ విశ్లేషణ...

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ లో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆలోచనా విధానం పెంపొందించడంతో పాటు సమకాలీన సమస్యలపై అవగాహన కల్పించేందుకు జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. కాగజ్‌నగర్‌లోని డివిజనల్ సైన్స్ సెంటర్లో జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమీల విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని దుర్గాప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇండియన్ ఎనర్జీ బాస్కెట్ 2047– ప్రాస్పెక్ట్ మరియు ఛాలెంజెస్ అనే అంశంపై తమ పరిశోధనాత్మక ఆలోచనలు, అభిప్రాయాలను సెమినార్‌లో వివరించారు. భారతదేశ భవిష్యత్ ఇంధన అవసరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాధాన్యత, సౌర, పవన, జల, అణు ఇంధనం, బయో ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇంధన నిల్వ వ్యవస్థలు తదితర అంశాలపై విద్యార్థులు విశ్లేషణాత్మకంగా



ప్రసంగించారు. భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే ఇంధన భద్రతతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు, పునరుత్పాదక ఇంధన వినియోగం, సాంకేతిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. బహుమతులు అందుకున్న విద్యార్థులు సెమినార్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి: గిరిజ దివ్యశ్రీ 10వ తరగతి,కస్తూరిబా గాంధీ విద్యాలయం ,కాగజ్ నగర్ ద్వితీయ బహుమతి:కృష్ణ భాంగ్,సెయింట్ క్లారెట్ హై స్కూల్, కాగజ్ నగర్ నగర్ తృతీయ బహుమతి:నాబా హూ రియా.జెడ్ పి ఎచ్ ఎస్ బాలికలుఆసిఫాబాద్ మరియు సఫా ఫాతిమా, శ్రీ విశ్వశాంతి హై స్కూల్ విజేత విద్యార్థులను ముఖ్య అతిథులు, విశిష్ట అతిథులు అభినందించారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకుని భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని వారు ఆకాంక్షించారు. జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ మాట్లాడుతూ ఇటువంటి సైన్స్ సెమినార్లు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను అన్వేషించేలా ప్రోత్సహిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుబ్బలమంగమ్మ ఏపీ-తెలంగాణ సరిహద్దు వివాదం: జాయింట్ సర్వేకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలి!

-- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కోరిన కోర్సవారిగూడెం సర్పంచ్ కోర్స గంగరాజు

-- అటవీ శాఖ అధికారులతో మాట్లాడిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు....

**ఏలూరు జిల్లా,బుట్టాయిగూడెం సెప్టెంబర్ 16(ప్రజా వీక్షణం)**

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ గుబ్బలమంగమ్మ పరిసర ప్రాంతాలు మరియు సరిహద్దుల విషయమై ప్రస్తుతం తీవ్రమైన గందరగోళం, సందిగ్ధత నెలకొన్నాయి. ఏ పరిధి ఎక్కడి వరకు ఉందనే దానిపై స్పష్టత లేకపోవడంతో స్థానిక ప్రజలు, గిరిజనులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ వివాదానికి శాశ్వత ముగింపు పలకాలంటే, ఇరు రాష్ట్రాల అధికారులు రంగంలోకి దిగి తక్షణమే జాయింట్ సర్వే (ఉమ్మడి సర్వే) నిర్వహించాలని కోర్సవారిగూడెం పంచాయతీ సర్పంచ్ కోర్స గంగరాజు ప్రభుత్వాన్ని మరియు అధికారులను డిమాండ్ చేశారు.ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం, కోర్సవారిగూడెం పంచాయతీ పరిధిలోని ఏపీ–తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఎవరి భూభాగం ఎక్కడ ముగుస్తుంది, ఎక్కడి నుంచి మరో రాష్ట్రం ప్రారంభమవుతుంది అనే విషయంలో స్పష్టమైన హద్దులు లేకపోవడం వల్ల తరచూ సమస్యలు తలెత్తుతున్నాయి. గుబ్బలమంగమ్మ కమిటీ పరిధిలో మరియు సరిహద్దు ప్రాంతాల్లో వాస్తవ పరిస్థితులు ఏమిటో తేల్చాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ, అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల సరైన సమయంలో చర్యలు ఉండటం లేదు.అలాగే అలాగే ఈ ప్రాంతంలో రోజురోజుకు పెరుగుతున్న ఉద్రిక్తతలు మరియు ప్రజల ఆందోళనలను గమనించిన పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ సమస్యపై తక్షణ దృష్టి సారించారు. ఆయన స్వయంగా అటవీ శాఖ అధికారి పి. సందీప్ రెడ్డితో ప్రత్యక్షంగా మాట్లాడారు. సరిహద్దు వివాదానికి వెంటనే తెరదించాలని, సంబంధిత శాఖల అధికారులకు లిఖితపూర్వకమైన ఆదేశాలు జారీ చేసి, వీలైనంత త్వరగా జాయింట్ సర్వే చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.అంతేకాకుండా గతంలోనే జాయింట్ సర్వే జరుగుతుందని అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తెలిపారు. అయితే, సరైన సమయానికి ఆ సర్వే కార్యరూపం దాల్చలేదు. సర్వే వాయిదా పడుతూ రావడం వల్ల



స్థానిక ప్రజల్లో, ఆలయ కమిటీ సభ్యుల్లో, భక్తుల్లో అనేక రకాల అపోహలు, అనుమానాలు మరియు భయాందోళనలు వేగంగా పెరుగుతున్నాయి. సరిహద్దు స్పష్టత లేకపోవడంతో స్థానిక అభివృద్ధి పనులకు, రక్షణ చర్యలకు మరియు శాంతిభద్రతల పరిరక్షణకు కూడా తీవ్రమైన ఆటంకాలు ఏర్పడుతున్నాయి.అలాగే ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అలాగే అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా కలిసి ఒకేసారి ఈ సర్వేను నిర్వహించాలి.సర్వే జరిగే నిర్దిష్టమైన తేదీ, సమయం మరియు స్థలం వివరాలను సంబంధిత శాఖల అధికారులకు, గ్రామ పంచాయతీలకు ముందే లిఖితపూర్వకంగా తెలియజేయాలి. సర్వే ప్రక్రియను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా గ్రామస్తులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలందరి సమక్షంలో అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి.పాత కాలం నాటి సరిహద్దు గుర్తులు, సరిహద్దు రాళ్లు, పాత గోతులు మరియు ఇతర చారిత్రక భౌతిక ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి ఆధారంగా శాశ్వత హద్దులను ఏర్పాటు చేయాలి అని తెలిపారు. "సరిహద్దు సందిగ్ధత కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు అంటూ కోర్స గంగరాజు ఆవేదనా వ్యక్తం చేశారు ఇచ్చిన మాటకు కట్టుబడి ఇరు రాష్ట్రాల అధికారులు వెంటనే సమన్వయంతో జాయింట్ సర్వే నిర్వహించి, ప్రజల మధ్య ఉన్న అపోహలను పూర్తిగా తొలగించాలి. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలను ఉధృతం చేయాల్సి వస్తుంది."అని కోర్స గంగరాజు అన్నారు.

# మూసాపేట్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

-- విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్

భక్తుల కోసం అన్నదానం ప్రారంభం.. నిర్వాహకులకు అభినందనలు

**బోయిన పల్లి, సెప్టెంబర్ 16:(ప్రజా వీక్షణం)**



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట్ డివిజన్‌లో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. తూము రజినీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. వినాయక చవితి పర్వదినం ప్రజలందరిలో భక్తి, ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారం పెంపొందించేలా నిలవాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, అభివృద్ధి వెల్లివిరియాలని ప్రార్థించినట్లు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. పండుగలను ఆధ్యాత్మిక భావనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పుష్పారెడ్డి, తూము సంతోష్, ఎల్లారావు, సతీష్ గౌడ్, కర్రెమ్మ, ఇజాజ్, వాసు తదితరులు పాల్గొన్నారు. మండపం పరిసరాలు భక్తులతో సందడిగా మారగా, గణనాథుడి నామస్మరణతో మూసాపేట్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

# 27 నెలల తర్వాత పెన్షన్ల పేరుతో కొత్త నాటకం

డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం)**

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు ఆరోపించారు. అధికారం చేపట్టిన 27 నెలల తర్వాత పెన్షన్లు ఇస్తామంటూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పెంటపాడు మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశాన్ని బుధవారం పెంటపాడులో ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన అవినీతికి నిలయంగా మారిపోయిందని, మట్టి, ఇసుక, లిక్కర్ మాఫియా రాజ్యమేలుతోందని విమర్శించారు.పెన్షన్ల పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చెప్పినట్లుగానే చంద్రబాబు పొరపాటున కూడా నిజం చెప్పరని విమర్శించారు. ఆయన ఇచ్చే హామీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు చేస్తున్న ప్రకటనలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలు రోజుకొకటి చొప్పున బయటపడుతున్నాయని తెలిపారు. నోటిఫికేషన్ నుంచి నియామకాల వరకు నకిలీ సర్టిఫికెట్లు, తప్పుడు రిజర్వేషన్లతో నడిపిన మెగా డీఎస్సీ పూర్తిగా అక్రమాల పుట్టగా మారిపోయిందని ఆరోపించారు. నీట్ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకున్నట్లుగానే, డీఎస్సీలో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ లోకేష్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. అనర్హులు పాఠశాలల్లో గురువులుగా చేరితే రేపటి భావి పౌరుల భవిష్యత్తు అంధకారమవుతుందని రాష్ట్ర ప్రజలంతా తీవ్రంగా ఆలోచించాలని సూచించారు. దేశంలోనే అత్యంత అవినీతిమయమైన పాలనను రాష్ట్రంలో చూస్తున్నామని చెప్పారు. 2025 ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చిన నాటి నుంచి పోస్టింగులు ఇచ్చే వరకు అడుగడుగునా అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలోనూ ఇంతటి దుర్మార్గమైన, పనికిమాలిన ప్రభుత్వాన్ని, విద్యాశాఖ తీరును చూడలేదని మండిపడ్డారు. ఓవైపు పేపర్లు లీక్ కావడం, మరోవైపు అర్హులైన మెరిట్ విద్యార్థులను అన్యాయంగా రోడ్డున పడేయడం ద్వారా యువత జీవితాలను నాశనం చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో నిజమైన విద్యావేత్తలను గౌరవిస్తే, ఈ ప్రభుత్వం నియామకాలనే వ్యాపారంగా మార్చేసిందని దుయ్యబట్టారు. డీఎస్సీలో జరిగిన కోట్ల రూపాయల దోపిడీపై నిష్పాక్షికమైన సీబీఐ విచారణ జరిగితేనే పేద విద్యార్థులకు, నిరుద్యోగులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. రానున్న స్థానిక పోరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా ప్రతినిధుల





అవినీతితోపాటు సూపర్ సిక్స్ సహా 143 హామీలపై నాయకులను నిలదీసేలా ప్రజలను చైతన్యపరచాలని చెప్పారు. గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు, కూటమి పరిపాలన వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించి పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ స్థాయి నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ ఐ ఘన సన్మానం..

మర్యాదపూర్వకంగా కలిసిన పరండోలి సర్పంచ్ రాథోడ్ పుష్పలత..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రాజును పరండోలి గ్రామ సర్పంచ్ రాథోడ్ పుష్పలత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, హృదయపూర్వక స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాథోడ్ పుష్పలత మాట్లాడుతూ.కెరమేరి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. నూతన బాధ్యతల్లో ఎస్ఐ రాజు విజయవంతంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని శుభాకాంక్షలు తెలిపారు.




# ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి... సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం గుంట్లపేట్ గ్రామంలో గల ప్రీ –ప్రైమరీ పాఠశాలను సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల జీవితంలో తొలి 5 సంవత్సరాల కాలం అత్యంత కీలకమైనవని,ఈ దశలో అందించే విద్య వారి భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని తెలపారు.ప్రీ –ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు పిల్లలతో ప్రేమ, ఆప్యాయత,ఓర్పుతో వ్యవహరిస్తూ ఆటల ద్వారా నేర్పించడం, కథలు, పాటలు సంభాషణలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా అభ్యసానాన్ని ఆనందదాయకంగా మార్చాలని సూచించారు.ప్రతి చిన్నారిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి,వారి సామాగ్రి వికాసానికి కృషి చేయాలని తెలపారు ప్రీ –ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య భోదను ను చూసి హర్షం వ్యక్తం చేస్తూ ఇన్‌స్ట్రక్టర్లు లను అభినందించారు . అనంతరం మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించి, నాణ్యమైన విద్యను బోధించాలని పేర్కొన్నారు.



# పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేద్దాం

స్థానిక పోరులోఅధిష్ఠానం ఆదేశాలే శిరోధార్యం

తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి)

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం)**






స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయాలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి,క్రమశిక్షణతో ముందుకు సాగాలని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) పిలుపునిచ్చారు. తెదేపా పట్టణ సమావేశాన్ని స్థానికకార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు, పార్టీ నిర్ణయించే ప్రాతినిధ్య అంశాలపై అధిష్ఠానం నిర్ణయం మేరకే ముందుకు సాగాల్సి ఉంటుందని తెలిపారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాతే ఎవరు ఏ పదవికి పోటీ చేయాలనే అంశంపై స్పష్టత వస్తుందని చెప్పారు. అధిష్ఠానం ఏ విధంగా ఆదేశిస్తే ఆ విధంగానే పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని వివరించారు.తాడేపల్లిగూడెం పట్టణంలో తెదేపాకు 46 శాతం ఓటు బ్యాంకు ఉందని, ఇప్పుడు మున్సిపాలిటీ సీటుని కూడా ఎవరికో కేటాయిస్తే తెదేపా అస్తిత్వం కోల్పోతుందంటూ పలువురు నాయకులు బాబ్జి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ మున్సిపాలిటీ విషయంలోనూ పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని. అదే సమయంలో పార్టీ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని, ఎవరూ వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేయకుండా పార్టీ నిర్ణయాలను గౌరవిస్తూ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. అనంతరం మాజీ కౌన్సిలర్ కొల్లి రమావతి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల శ్రీధర్, గురుజు సూరిబాబు, సబ్బినీసు కృష్ణమోహన్, షేక్ బాజీ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
17 గురువారం సెప్టెంబర్ 2026
9
www.prajaveekshanam.in

# కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు.. 13,47 లక్షలు..

**దేవరకద్ర,సెప్టెంబర్ 16 ప్రజా వీక్షణం**

పాలమూరు జిల్లాలో పేదల తిరుపతిగా పేరుగాంచి చిన్న చింతకుంట మండల అమ్మపురం గ్రామం కురుమూర్తి కొండలపై వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి చైర్మన్ బత్తుల బాలరాజ్, సమక్షంలో బుధవారం నిర్వహించారు హుండీ లెక్కింపు లో స్వామి వారికి భక్తులు సమర్పించిన నగదు హుండీ ఆదాయం 13 లక్షల 47 వేల రూపాయలు నగదు రూపంలో వచ్చినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి మహిళా భక్తులు లెక్కింపు చేశారు పల్లెజనుల ఆరాధ్యదైవం కురుమూర్తి స్వామిని ప్రతి అమావాస్యకు పెద్ద ఎత్తున భక్తులు దర్శించు కొని తమ మొక్కులు తీర్చుకుంటారు. అమావాస్య అనంతరం హుండీ లెక్కింపు ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అధికారులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.




# “ప్రతి ఇంటా ఆశీర్వాద దీపం వెలిగించి ప్రధాని మోడీకి దీవెనలు అందజేద్దాం”

### --- బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల పిలుపు

**బుట్టాయిగూడెం సెప్టెంబర్ 16(ప్రజా వీక్షణం)**



దేశ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలంలో బీజేపీ నాయకులు అత్యంత ఘనంగా, ఉత్సాహ ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రధాని జన్మదిన వేడుకలు జరుగుతున్న తరుణంలో, బుట్టాయిగూ డెం మండలంలో బీజేపీ నాయకురాలు ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల ప్రత్యేకంగా మాట్లాడుతూ దేశాన్ని విశ్వవేదికపై నిలబెట్టిన ధీశాలి, పేద ప్రజల పక్షపాతి అయిన నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని బీజేపీ నాయకురాలు కాంచన మాల కొనియాడారు.అలాగే ఆయన చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు.అంతేకాకుండా దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఈ సందర్భంగా వంకా కాంచనమాల పేర్కొన్నారు. దేశ ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయనకు ఆ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని, గొప్ప సంతోషం, ఆనందం, ఆరోగ్యం అందించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని నేడు సాయంత్రం ఆరు నుంచి ఏడు గంటల మధ్య ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ‘ఆశీర్వాద దీపం’ వెలిగించి, ప్రధాని మోడీకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలపాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ శ్రేణులు, ఎస్టీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధాని మోడీకి తమ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. దేశ భవిష్యత్తును బంగారు బాట పట్టించే ప్రధాని మోడీ జన్మదిన వేడుకల్లో మండల ప్రజలు, పార్టీ కార్యకర్తలు అందరూ భాగస్వాములు కావాలని కాంచన మాల విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ ను సన్మానించిన యువకులు..

**దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజావీక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు అయిన బుధవారం రాత్రి తాయమ్మ గుడి వద్ద, అలాగే అంబేద్కర్ నగర్ కాలనీలో, ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్నవారు వారిని శాలువాతో సన్మానం చేసి మెమోటు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామాంజనేయులు, గోపి బాలరాజ్, మెకానిక్ ఆంజనేయులు, అంబేద్కర్, సన్నీ, కృష్ణయ్య, వెంకటేష్, బాలరాజు, నాని, తదితరులు పాల్గొన్నారు.



# బొల్లారం డివిజన్ 272మాధవాని కుంటలో గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు





### సీసీ కెమెరాలతో నిరంతర నిఘా.. క్రేన్లు, లైటింగ్, బారికేడింగ్ సిద్ధం

### ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి

**పటాన్ చేరు : సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం)**

బొల్లారం డివిజన్ 272 పోలీస్ స్టేషన్ పరిధిలోని మాధవాని కుంట వద్ద గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ఐడీఏ బొల్లారం పోలీసుల ఆధ్వర్యంలో సీఎంసీ అధికారుల సమన్వయంతో భద్రతా చర్యలు ముమ్మరం చేశారు.నిమజ్జన ప్రదేశంలో నిరంతర పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, విగ్రహాల నిమజ్జనానికి భారీ క్రేన్లు, భక్తుల భద్రతకు బారికేడింగ్, రాత్రివేళల్లో ఇబ్బందులు లేకుండా ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టారు.బుధవారం ఐడీఏ బొల్లారం పోలీస్ ఇన్‌స్పెక్టర్ వి. సుధీర్ కుమార్ పోలీసు సిబ్బంది, సీఎంసీ అధికారులతో కలిసి మాధవాని కుంటను సందర్శించి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి సైతం నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక సూచనలు చేశారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు, వాహనాల దారిమళ్లింపు, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లపై దృష్టి సారించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - అశ్వారావుపేటలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

### శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి రూ. 11 లక్షల విలువైన వెండి మకర తోరణం సమర్పణ

### 4 కిలోల స్వచ్ఛమైన వెండితో అద్భుతమైన కళాఖండం రూపకల్పన

### ఘనంగా దంపతులకు సన్మానం చేసిన ఆలయ కమిటీ



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 16 (ప్రజా వీక్షణం):**

అశ్వారావుపేట పట్టణంలో కొలువై ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి ఆలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ పవిత్ర ఉత్సవాలను పురస్కరించుకుని, పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ‘విజయ సాయి సెల్ వరల్డ్’ అధినేత సీమకుర్తి జితేంద్ర - అమృత దంపతులు స్వామి వారికి విశేష సేవనందించారు.స్వామి వారిని దర్శించుకున్న వారు సుమారు రూ. 11,00,000/- విలువైన అత్యంత విలువైన వెండి మకర తోరణాన్ని భక్తిభావంతో బహూకరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సుమారు 4 కిలోల స్వచ్ఛమైన వెండితో, నిపుణులైన అనుభవజ్ఞులైన కళాకారుల చేత ఈ మకర తోరణాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దించారు.అనంతరం ఆలయ యాగశాలలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ జితేంద్ర - అమృత దంపతులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ దివ్యమైన వెండి మకర తోరణాన్ని ఆలయ కమిటీకి అధికారికంగా అప్పగించారు.స్వామి వారి కైంకర్యానికి విరాళం అందించిన దంపతుల దాతృత్వాన్ని ఆలయ కమిటీ సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా జితేంద్ర - అమృత దంపతులను శాలువాలతో సన్మానించి, వేద పండితుల చేత వేదాశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ.. “స్వామి వారి కృప, అనుగ్రహం ఉంటేనే ఇలాంటి మహాభాగ్యాలు కలుగుతాయి. వినాయక స్వామి వారికి మా చేతుల మీదుగా మకర తోరణం సమర్పించడం మా జీవితంలో ఎంతో సంతోషంగా, అదృష్టంగా భావిస్తున్నాము” అని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, స్థానిక ప్రముఖులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. దాతల ఈ ఉదార స్వభావాన్ని పట్టణ ప్రజలు, భక్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# పోలవరం ఏఎంసీ వైస్ చైర్మన్ కొండెపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో కొయ్యలగూడెంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

### ”రక్తదానం - జీవదానం”: మోడీ 76వ జన్మదిన వేడుకల్లో భాగంగా కొయ్యలగూడెంలో కొండెపాటి రామకృష్ణ నేతృత్వంలో మహా రక్తదాన శిబిరం!

### ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏఎంసీ వైస్ చైర్మన్ పిలుపు!

**కొయ్యలగూడెం:సెప్టెంబర్ 16(ప్రజా వీక్షణం)**

”భారతదేశ గర్వకారణం, దేశ ప్రజల ఆశాకిరణం, మన అందరి ఆత్మీయ ఆత్మబంధువు అయిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కొయ్యలగూడెంలో నేడు అనగా గురువారం ఒక గొప్ప సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం!” అని పోలవరం ఏఎంసీ వైస్ చైర్మన్ కొండెపాటి రామకృష్ణ తెలిపారు.అలాగే ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని, కొయ్యలగూడెంలోని స్థానిక ప్రకాశం డిగ్రీ కాలేజ్ వేదికగా నేడు ఉదయం 10:00 గంటలకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. “రక్తదానం - జీవదానం, మన చేతుల్లో మరో జీవితం” అనే నినాదంతో ఈ కార్యక్రమం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కొండెపాటి రామకృష్ణ మాట్లాడుతూ... “మన దేశం కోసం నిరంతరం శ్రమించే గొప్ప నాయకుడు మోడీ పుట్టినరోజును మనం ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం. మన భారతీయ జనతా పార్టీ (బీజేపీ ) కార్యకర్తలు అందరూ, ముఖ్యంగా మన యువమోర్చా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా భాగస్వాములు కావాలి. మీరందరూ మీ స్నేహితులను, చుట్టుపక్కల యువతను పెద్ద ఎత్తున ఈ రక్తదాన శిబిరానికి తీసుకొచ్చి, రక్తదానం చేసే విధంగా ప్రోత్సహించాలి. ఈ కార్యక్రమాన్ని మన ప్రాంతంలో ఒక చరిత్రగా నిలిచేలా చేసి, దీనికి అఖండ కీర్తిని తీసుకురావాలని మీ అందరికీ హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను” అని పిలుపునిచ్చారు.ఈ మహా రక్తదాన శిబిరానికి పెద్ద ఎత్తున తరలివచ్చి, ప్రాణాలను కాపాడే ఈ సత్కార్యాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



GENERAL NEWS
17 గురువారం సెప్టెంబర్ 2026
10
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

## మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారికి నవతరం పార్టీ స్వాగతం పలుకుతుంది

### ఒక్క రూపాయికే టిక్కెట్

### నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్ కె కరీం

బాపట్ల : సెప్టెంబర్ 16 ( ప్రజా వీక్షణం )



త్వరలో జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారికి నవతరం పార్టీ స్వాగతం పలుకుతుందని నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్ కె కరీం అన్నారు.మునిసిపల్ ఎన్నికల్లో మేయర్,చైర్మన్,కార్పొరేటర్,కౌన్సిలర్ లుగా పోటీ చేయాలనుకునే వారికి ఒక్క రూపాయికె టిక్కెట్ ( బీ - ఫారం ) ఇస్తామని తెలిపారు.' డబ్బులు ఉంటేనే రాజకీయాలు ' అనే వాతావరణం మారాలని, అటువంటి మార్పు కోసం,అమలు కోసం నవతరం పార్టీ ముందడుగు వేసిందని తెలిపారు. మునిసిపల్ ఎన్నికల్లో మేయర్,చైర్మన్, కార్పొరేటర్,కౌన్సిలర్ లుగా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు 7780214700,950 2931429 నెంబర్లను సంప్రదించాలని అన్నారు.

## కుక్కలు బాబాయ్ కుక్కలు..

### ఇబ్బందులు పడుతున్న ప్రజలు..

దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా విక్షణం

మున్సిపాలిటీ కేంద్రంలో వివిధ వాడలో కుక్కలు విపరీతంగా ఉండడం వల్ల ప్రజలు అలాగే వాహనదారులు రావడాని కి ఇబ్బందిగా ఉన్నది అని అంటున్నారు. దాదాపు కుక్కలు గ్రామ సేవకుల పర్యటి స్తున్నారు. వీధి కుక్కల వల్ల అనేక ఇబ్బం దులకు గురి అవుతున్నా మని ప్రజలు అంటున్నారు. మున్సిపల్ అధికా రులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎవరు పట్టించు కోవ డంలేదని ప్రజలు ఆరోపణ లు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ తీసుకొని గ్రామంలో వీ ది కుక్కలు లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## భక్తి శ్రద్ధతో గణపతికి పూజలు..



దేవరకద్ర, సెప్టెంబర్ 16 ప్రజా విక్షణం

మహా గణపతికి మూడవ రోజుఅయినా బుధవారం రాత్రి హైదరాబాదులోని కొత్తపేటలోని సెలూన్ లో ఏర్పాటు చేసిన మహా గణపతి విగ్రహానికి భక్తి శ్రద్ధతో రవళి, దీప్తి, పూజ కార్యక్రమాలు చేశారు. గణపతికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అందులో పని చేసే సిబ్బంది వారు కూడా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను తెల్సుకొని,వాటి పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తున్నాము

### బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

బాపట్ల : సెప్టెంబర్ 16 ( ప్రజా వీక్షణం )




బుధవారం ఉదయం బాపట్ల టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ.....సూపర్ ఎల్ నీనో ప్రభావం వలన పంటలు వేయవద్దు అన్న, పంట వేసిన రైతులు పడుచున్న ఇబ్బందులను పరిష్కరించాలని కొన్ని ప్రాంతాల్లోని పొలాలను సందర్శించి, రైతుల సమస్యలను తెల్సుకొని,వాటి పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా పట్టిసీమ, అట్లాంటి మరికొన్ని ప్రాజెక్టుల కొరకు ముందు చూపు ఉన్న మన ముఖ్యమంత్రి చంద్రబాబు చూస్తున్నారని, అయితే వైఎస్సార్ సీపీ ఈ పరిస్థితులను అధ్యయనం చేయకుండా, అప్పుడు పట్టిసీమ మీద ఏ విధంగా ఎద్దేవా చేసిందో అయితే దాన్ని చంద్రబాబు పూర్తి చేసి, కృష్ణా ఆయకట్టుకు గోదావరి నీళ్లను మళ్లించిన ఘనత చంద్రబాబుది అని, అదేవిధంగా ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులను అధికమించి ముందుకెళ్తామని అన్నారు.త్వరలో అంటే 2027 సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి, ఇప్పుడు ఇంకా పంట నీరు అందని ప్రాంతాలకు వచ్చే సంవత్సరం నీరు అందే విధంగా ముందుకెళ్తున్న ఈ కూటమి ప్రభుత్వం యొక్క ఆలోచనలు మీరు గమనించాలని, ప్రతిపక్షం చేసే కుట్ర పూరిత మాటలను నమ్మొద్దని తెలిపారు. గత రెండు రోజుల క్రితం వచ్చిన వర్షాలకు మరల కొంతమంది రైతులు నాట్లు వేస్తున్నారని, నీటి ఇబ్బంది ఎదుర్కొనే పరిస్థితి ఉందని, కాబట్టి వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను వేయాలని కోరారు.పంట వేసిన రైతులు నష్ట పోతే పశు గ్రాసం కింద కొంత మొత్తం ఇవ్వనున్నట్లు చెప్పారు.

## భారతదేశంలో సామాజిక వివక్షతను, బ్రాహ్మణుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా తన జీవితకాలం మొత్తం పోరాటం చేసిన మహనీయుడు పెరియార్ రామస్వామి

### - నేడు ఆయన 148వ జయంతి

భారతీయ సమాజంలో కుల వ్యవస్థ నరనరాల్లో జీర్ణించుకొని అన్ని రంగాల్లో అసమానతలు పెరగడానికి కారణమైంది. ఈ అసమానతలను రూపుమాపడానికి సాహు మహరాజ్, నారాయణ గురు, రామస్వామి పెరియర్ వంటి సామాజిక విప్లవవీరులు చేసిన త్యాగఫలితంగా భారతదేశం స్వేచ్ఛా, సమానత్వం, సామాజిక, ఆర్థిక, రాజకీయాలు పునాదులుగా ఏర్పడిన భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూనే సమసమాజ నిర్మాణానికి దోహదం చేశారు. దక్షిణ భారతదేశ ప్రజలచే ముఖ్యంగా తమిళనాడు ప్రజలచే పెరియర్‌గా తాన్ తై పెరియర్‌గా ఆత్మీయంగా పిలవబడే ఈరోడ్ వెంకట రామస్వామి 1879లో ఈరోడ్‌లో ఇదే రోజు జన్మించారు. సంఘ సంస్కర్తగా, హేతువాదిగా, ఆత్మగౌరవ ఉద్యమ నిర్మాతగా ద్రావిడ ఉద్యమ సారథిగా ఆయన చేసిన సేవలకు గుర్తుగా ప్రజలు ఆయనను పెరియర్‌గా పిలుచుకునేవారు. 'పెరియర్' అంటే 'పెద్ద మనిషి' అని అర్థం.సమాజంలో ఆయన కుల, మత, వర్గ ఆధిపత్యాలపై తిరుగుబాటు చేశాడు. కుల, మత రహిత సమసమాజం కావాలని ఆయన ఆకాంక్ష. కానీ నిన్నగాక మొన్న పరువు హత్యలు ఈ దేశంలో జరిగిన తరుణంలో పెరియర్ జయంతిని నిర్వహించుకుంటున్నామంటే ఆయన ఆకాంక్ష ఇంకా అలాగే ఉంది. మహిళలకు సమాన హక్కులు కావాలని ఆయన కాంక్షించారు. పెరియర్ ముఖ్యంగా సమాజంలో ప్రధానంగా నెలకొని ఉన్న బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ప్రశ్నించారు. దక్షిణ భారతానికి చెందిన ద్రావిడులపై ఉత్తరానికి చెందిన బ్రాహ్మణ ఆధిపత్యాన్ని సహించేది లేదని స్వీయభావన ఉద్యమాన్ని నిర్మించారు. అగ్రవర్ణాలు తమ ఆధిప త్యాన్ని కొనసాగించడం కోసమే ఈ దేవుండ్లు, గుడులు, గోపురాలను నిర్మి స్తూ పనికిమాలిన పురాణాలను సృష్టించారని ప్రచారో ధ్యమాన్ని సాగించడం ద్వారా ఆయన ప్రముఖ హేతువాదిగా పేరు పొందారు. హేతువాదం, ఆత్మగౌరవం, స్త్రీ హక్కులు, కుల నిర్మూలన కోసం పెరియర్ చేసిన పోరాటం అప్పటికీ, ఇప్పటికీ ఒక చరిత్రగా మిగిలిపోతుంది. మూల-ద్రావిడ వాసులైన బ్రాహ్మణేతరులను, భార తదేశానికి చెందిన బ్రాహ్మ ణులు దోపిడీ చేయడాన్ని అణివేయడాన్ని వ్యతిరేకించారు. తమిళ సమాజాన్ని విప్లవ మార్గంలో నడిపి కుల వివక్షతను తొలగిం చడానికి తీవ్రంగా కృషి చేసిన వ్యక్తిగా తమిళ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి పెరియర్ రామస్వామి. అందుకే ఆయ నను ఆధునిక కాల ప్రవ క్తగా, ఆగేయ ఆసియా సోక్రటిస్‌గా, సామాజిక విప్లవ పితామహుడిగా, అజ్ఞానం, అంధ విశ్వాసాలు, అసంబద్ధమైన అచిర వ్యవహారాల ను వ్యతిరేకించే వారిగా యునెస్కో అభివర్ణించింది. "దేవుడు లేడు, దేవుడు లేడూ, అసలు దేవుడే లేడు" అనే నినాదంతో పెరియర్ సాగించిన ఉద్యమం ప్రధానమైనది, కుల, మత వ్యత్యాసాలు కలిగిన భారతదేశం తనకు వద్దని, కుల, మత రహితమైన భారతమే తనకు కావాలని పోరాటం చేశాడు. కుల, మతాలను రాజ్యాంగం నిషేధించినప్పుడే కుల, మత రహిత స మాజం ఏర్పడుతుందని ఆయన వాధించాడు. హిందుత్వ వాదాన్ని గట్టిగా వ్యతిరేకించారు. కాబట్టే వారికి పెరియర్ అంటే గిట్ట డం లేదు. పెరియర్ తన ఆశయాల సాధన కోసం 1939లో జస్టిస్ పార్టీ పెట్టారు. 1944లో జస్టిస్ పార్టీని 'ద్రావిడ్ దార్ కళనంగా' మార్చారు. ఈ పార్టీ సామాజికోద్యమానికే ప్రాధాన్యతని చ్చి ఎన్నికలకు దూరంగా ఉండి మరీ పోరాటం చేసింది. అంట రానితనం, కులం, వర్ణ వివక్షత తీవ్రంగా ఉన్న దేశంలో ప్రజల తో ఆత్మగౌరవాన్ని పెంపొందించడం, వారి మధ్య ఉన్న సా మాజి క ఆర్థిక సమానత్వాన్ని సాధించడం కుల వ్యవస్థను దోపిడీ మయమైన సాంప్రదాయాలను నిర్మూలించడమే పెరియర్ ధ్వేయం. హిందూ మతం ఆపాదించిన తరతరాల బానిసత్వాన్ని వదిలించుకునేందుకు దేవుడు ఒక్కడే, మనుషులంతా ఒక్కటే అని చాటడం మంచిదని ప్రభోధించాడు. ఎప్పుడు ఆయన భావాలు, ఆలోచనలు విప్లవాత్మకమైనవిగానే ఉండేవి. దేశం కుల, మత కంపులో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో మత దురహంకారాన్ని వ్యతిరేకిస్తూ శాస్త్రీయ, హేతుబద్ధమైన జీవన విధానాన్ని అవలంభించిన రోజు ఈ రోజు. ఆత్మగౌరవ పోరాటాలు చేసిన దళితులు, స్త్రీలు, బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని ధారపోసి, తన చివరి శ్వాస వరకు సమసమాజం కోసం పోరాటం చేసిన సామాజిక విప్లవకారుడు పెరియర్ రామస్వామి.

# నేడు తెలంగాణ విమోచన దినోత్సవం

### - నిజాం నవాబు తోకముడిచి భారత ప్రభుత్వానికి లొంగిపోయిన రోజు

### - తెలంగాణ ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు





అది పరాయి పాలన నుంచి విముక్తి పొందిన దినం సొంతగడ్డపైనే పరాయివారిగా బతుకులీడుస్తున్న ప్రజలు జరిపిన యుద్ధం భూస్వాముల దౌర్జన్యాలు, నిజాం రాజరిక దుర్మార్గ వ్యవస్థ, రజాకర్ల అమానుషాలు తెలంగాణను అణువణువునా పట్టిపీడించిన అన్ని దుర్మార్గాల నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొందడానికి జరిగిన మహా సంగ్రామమది భారతదేశంలో హైదరాబాద్ సంస్థాన విలీనం చరిత్రాత్మకమైన ఉదంతం నిజాం నవాబు తోకముడిచి భారత్‌కు లొంగిపోయిన సందర్భం అసలు సెప్టెంబర్ 17న ఏం జరిగింది? హైదరాబాద్ సంస్థానం భారత్‌లో ఎలా విలీనమైంది? ఓసారి గుర్తు చేసుకుందాం.నిజాం కబంధ హస్తాల నుండి హైదరబాదు సంస్థానం విముక్తిపొందిన రోజును తెలంగాణ విమోచన లేదా విలీన దినం గా పాటిస్తారు.1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు.. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండియాలో, ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతోంది. ఒకవైపు దేశ్ముఖ్, జాగీర్దార్, దొరల వెట్టి చాకిరిలో గ్రామీణ ప్రజానీకం మగ్గిపోతుంటే, మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు.. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గ్రామాలపై పడి ప్రజలను దోచుకొని, హత్యాకాండను కొనసాగించారు. నిజాం ప్రోద్బలంతో రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీ ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని గురేస్తానని విర్ర వీగాడు.. ఇలాంటి పరిస్థితిలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, ఆర్యసమాజ్ తమ తమ మార్గాల్లో పోరాటాన్ని చేపట్టాయి. ఈ సంస్థలన్నింటినీ నిషేధించాడు ఉస్మాన్ అలీఖాన్. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కంతిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి, సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారు.. పరిస్థితిని ముందే ఊహించిన నిజాం నవాబు పాకిస్తాన్ సాయం కోసం వర్తమానం పంపడంతో పాటు, ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాడు.. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలి

బాపట్ల : సెప్టెంబర్ 16 ( ప్రజా వీక్షణం )

అగ్ని ప్రమాద బాధితులను ప్రతి ఒక్కరు ఆదుకొని మానవత్వాన్ని చాటుకోవాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు.బాపట్ల పట్టణం రైలుపేట మూడో వార్డులో ప్రమాదవశాత్తు పలు నివాసాలలో కూలీ పనులు చేసుకునే నాగలక్ష్మి కి చెందిన పూరి ఇల్లు పూర్తిగా దగ్ధమై కట్టుబట్టలతో రోడ్డుపై నిలిచిన బాధితులకు ఆర్థిక సహాయంతో పాటు నూతన దుస్తులను ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ..... ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి పూరిళ్ల పూర్తిగా దగ్ధమైపోవడంతో పాటు బాధితులకు సంబంధించిన ఇంట్లో సామానుతో పాటు బీరువాలో దాచుకున్న నగదు కాలిపోయాయి అన్నారు. బాధితురాలు నాగలక్ష్మి పలు నివాసాలలో కూలి పనులు చేసుకుంటూ ఆడపిల్లలను పెంచుకుంటూ జీవనం సాగిస్తుందని ఇటువంటి తరుణంలో అగ్ని ప్రమాదం సంభవించి రోడ్డున పడేలా చేయడం బాధాకరమన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బాధితులకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్,కోశాధికారి జోగి సువర్ణరాజు,సభ్యులు నరాలశెట్టి నాగరాజు,బండ్రెడ్డి అంకమ్మరావు,కోడి రెక్క రవి, బండి శ్రీనివాసరావు, ఇనుపగొల్ల రంగారావు, యలవల శ్రీనివాసరావు, షేక్.సుభాని,పెద్దమళ్ళ శ్రీకాంత్,చామర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

17 గురువారం సెప్టెంబర్ 2026

www.prajaveekshanam.in


## భారత్‌లోనే జరగనున్న ఐపీఎల్ 2027 వేలం

గత కొన్ని ఏళ్లుగా విదేశాల్లో ఐపీఎల్ వేలాన్ని నిర్వహించే ట్రెండ్‌కు బీసీసీఐ బ్రేక్ వేసింది. మంగళవారం జరిగిన ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ కీలక సమావేశంలో 2027 ఐపీఎల్ మినీ వేలాన్ని మన భారతదేశంలోనే నిర్వహించాలని నిర్ణయించారు! 2023లో కొచ్చిలో జరిగిన వేలం తర్వాత దుబాయ్, జెడ్డా, అబుదాబి వంటి విదేశీ నగరాల్లో వేలాలు జరిగాయి. అయితే, 2028లో నిర్వహించే మెగా వేలాన్ని మళ్లీ విదేశాల్లో నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ, ఈసారి మినీ వేలాన్ని మాత్రం స్వదేశంలోనే నిర్వహించనున్నారు. మినీ వేలం కోసం తమ యాజమాన్యం, విశ్లేషకుల బృందాలను విదేశాలకు తీసుకెళ్లడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫ్రాంచైజీలు బీసీసీఐకి విన్నవించాయి. గతేడాది అబుదాబి వేలం సందర్భంగానే టీమ్స్ ఈ అభ్యంతరాలను బీసీసీఐ దృష్టికి తీసుకెళ్లాయి. ఫ్రాంచైజీల అభిప్రాయాలకు గౌరవమిస్తూ, వేలాన్ని భారతదేశంలోని ఏదో ఒక నగరంలో నిర్వహించాలని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయించింది.అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య కాలం భారతదేశంలో వివాహాల సీజన్ కావడంతో, వేలం వేదిక ఎంపిక కాస్త సవాలుగా మారింది. వేలం నిర్వహణతో పాటు 10 ఫ్రాంచైజీల బృందాలు, బీసీసీఐ అధికారుల వసతి కోసం కనీసం 100కి పైగా 5-స్టార్ హోటల్ గదులు రెండు రోజుల పాటు అవసరం అవుతాయి. హోటల్ గదుల లభ్యతను బట్టి ఏ భారతీయ నగరంలో వేలం నిర్వహించాలనేది త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. మరోవైపు ఐపీఎల్‌లో ఎంతో వివాదాస్పదమైన 'ఇంపాక్ట్ ప్లేయర్' నియమంపై బీసీసీఐ ఇంకా ఏటూ తేల్చలేదు. ఈ రూల్‌ను కొనసాగించాలా వద్దా అనే దానిపై ఫ్రాంచైజీలలో విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. జట్టు నిర్మాణాన్ని ఈ నియమాన్ని బట్టే రూపొందించుకున్నామని, కాబట్టి దీనిపై హడావుడిగా కాకుండా వచ్చే ఏడాది నిర్ణయం తీసుకోవాలని కొన్ని జట్లు కోరుతున్నాయి. దీనిపై స్పష్టత కోసం మరో నెల రోజుల్లో ప్రత్యేకంగా గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం కానుంది.




## కొచ్చి వేదికగా అక్టోబర్‌లో మెగా ఆక్షన్ నిర్వహణ..

డబ్ల్యూపీఎల్ 2027 తేదీలు ఖరారు మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఐదో సీజన్ నిర్వహణకు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) బుధవారం కీలక ప్రకటన విడుదల చేసింది. డబ్ల్యూపీఎల్ 2027 ఎడిషన్ మ్యాచ్‌లను 2027 జనవరి 14 నుంచి ఫిబ్రవరి 7 వరకు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. ఈ కొత్త సీజన్ కోసం ఆటగాళ్ల మినీ వేలాన్ని ఈ ఏడాది అక్టోబర్ 28న కేరళలోని కొచ్చి నగరంలో జరుపుతారు. అయితే ఈ టోర్నీ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే వేదికల వివరాలను మాత్రం బీసీసీఐ ప్రస్తుతానికి వెల్లడించలేదు. మహిళల క్రికెట్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద టీ20 లీగ్‌గా అవతరించిన డబ్ల్యూపీఎల్, సరికొత్త ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తోందని బోర్డు తన అధికారిక ప్రకటనలో తెలిపింది. ఇండియా అంతర్జాతీయ స్టార్లతో పాటు వర్ధమాన క్రీడాకారిణులు తమ సత్తా చాటేందుకు ఈ లీగ్ గొప్ప వేదికగా నిలిచింది.రాబోయే సీజన్ కోసం ఐదు ఫ్రాంచైజీలు తమ జట్లను సిద్ధం చేసుకోవడంపై కసరత్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న జట్ల నుంచి ఆటగాళ్లను అట్టిపెట్టుకోవడానికి బీసీసీఐ సెప్టెంబర్ 28ని ఆఖరి గడువుగా నిర్ణయించింది. ఈ గడువు లోగా ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను సమర్పించాల్సి ఉంటుందని తెలుస్తోంది. రాబోయే సీజన్‌కు సరిపడే అత్యుత్తమ కాంబినేషన్‌లను ఎంపిక చేసుకోవడానికి జట్లకు ఇది మంచి అవకాశం. 2026 ఎడిషన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సంచలన ఆటతీరుతో రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన సారథ్యంలో బరిలోకి దిగిన ఆర్సీబీ, అద్భుత ప్రదర్శనతో టైటిల్ నిలబెట్టుకుంది. ఆ సీజన్ మ్యాచ్‌లను నవీ ముంబై, బరోడాలలో విజయవంతంగా నిర్వహించారు. ఇప్పుడు జరగబోయే ఐదో సీజన్‌లోనూ విజేతగా నిలిచి హ్యాట్రిక్ సాధించాలని ఆర్సీబీ బృందం కృతనిశ్చయంతో ఉంది. ఇందుకు తగిన కసరత్తు ముమ్మరం చేస్తోంది ఆ టీమ్ మేనేజ్మెంట్.2023లో ఆరంభమైన డబ్ల్యూపీఎల్ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు చెరో రెండుసార్లు ఛాంపియన్లుగా నిలిచాయి. కొచ్చిలో జరిగే వేలం తర్వాత ఐదు ఫ్రాంచైజీలు కొత్త వ్యూహాలతో బరిలోకి దిగనున్నాయని తెలుస్తోంది. ఇక మిగతా జట్లు కూడా విజేతగా నిలిచేందుకు వ్యూహాలు పన్నుతున్నాయి.

## వైభవ్ తో పోటీ బయటి ప్రపంచానికి మాత్రమే

అఫ్గానిస్తాన్‌తో జరిగిన రెండో టీ20 పోరులో 160 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమ్ ఇండియా ఏ దశలోనూ ఒత్తిడికి లోనుకాకుండా, ఆడుతూ పాడుతూ టార్గెట్ చేజ్ చేసింది. ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ తొలి వికెట్‌కు 88 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని జోడించారు. కేవలం 22 బంతుల్లోనే 57 పరుగులు సాధించి సంజూ ఫామ్‌లోకి రావడంతో భారత్ 14.5 ఓవర్లలోనే విజయాన్ని అందుకుంది. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో 15 ఏళ్ల వండర్‌కిడ్ వైభవ్ సూర్యవంశీతో పోటీ గురించి వస్తున్న ఊహాగానాలకు సంజూ తనదైన శైలిలో స్పందించాడు. ఫామ్ అనేది తాత్కాలికం, క్లాస్ ఎప్పటికీ శాశ్వతం అని మరోసారి నిరూపించాడు. మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఓపెనింగ్ స్థానం కోసం నెలకొన్న తీవ్ర పోటీపై అడిగిన ప్రశ్నకు సంజూ దీటుగా ఆన్సరిచ్చాడు. ఓపెనింగ్ బెర్త్‌ల వివాదంపై సంజూ శాంసన్ స్పందిస్తూ, "బయటి ప్రపంచానికి మాత్రమే వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ నాకు పోటీదారులుగా కనిపిస్తారు. కానీ డ్రెస్సింగ్ రూమ్‌లో మేమంతా ఒకే జట్టుగా దేశం కోసం ఆడుతున్నాం. మాకు జట్టు విజయం మాత్రమే ముఖ్యం, ఆ తర్వాతే వ్యక్తిగత ప్రదర్శనలు వస్తాయి. అతడికి అవకాశం ఇచ్చారు, నాకు ఎందుకు రాలేదు అని బాధపడుతూ నెగెటివ్ ఆలోచనలతో కూర్చోవడం మా జట్టు సంస్కృతిలో లేదు. అలాంటి మనస్తత్వాలు ఇక్కడ పనికిరావు" అని పేర్కొన్నాడు. సోషల్ మీడియాలో మాజీ క్రికెటర్లు చేసే వ్యాఖ్యల గురించి సంజూ శాంసన్ మాట్లాడుతూ, "సాధారణంగా నేను వైఫై ఆఫ్ చేసి నెగెటివిటీకి దూరంగా ఉంటాను. కానీ కొన్నిసార్లు ఆ కామెంట్లు నా కంట పడుతుంటాయి. ఇండియాలో ఆడుతున్నప్పుడు ఇలాంటి కామెంట్లు ఆటగాళ్లపై ప్రభావం చూపుతాయి. మేం రోబోలం కాదు, మాకు భావోద్వేగాలు ఉంటాయి. గతంలో విమర్శలు నన్ను కూడా బాధించాయి. అయితే అనుభవంతో వాటిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకున్నాను. ఒక షాట్ ఆడే ముందు బయట ఏమనుకుంటారో అని ఆలోచిస్తే నేను ఇలా బ్యాటింగ్ చేయలేను" అని తెలిపాడు. మొదటి రెండు మ్యాచ్‌ల్లో సంజూ, అభిషేక్‌లు రాణించినప్పటికీ, బెంచ్‌పై ఉన్న వైభవ్ సూర్యవంశీకి మూడో టీ20లో అవకాశం ఇస్తామంటూ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సూచన ప్రాయంగా చెప్పాడు. దీంతో ఆఖరి పోరులో ఎవరికి విశ్రాంతి ఇస్తారనేది ఆసక్తిగా మారింది. ఇక ఈ ఈ సిరీస్ ను ఇప్పటికే 2-0తో ఇండియా కైవసం చేసుకోగా, స్వదేశంలో శ్రేయస్ కిదే తొలి సిరీస్ విక్టరీ కావడం విశేషం.







## ఆసియా గేమ్స్?లో టీమ్‌ఇండియాకు విప్రజ్ నిగమ్? ఎంపిక

ఒక ఆటగాడి గాయం కారణంగా ఇంకో ఆటగాడికి జట్టులో చోటు దక్కడం ఏ ఆటలోనైనా మామూలుగా జరిగేదే. తాజాగా టీమ్‌ఇండియా జాతీయ జట్టులోనూ అదే జరిగింది. అయితే ఈసారి జట్టులో చోటు దక్కించుకోనున్న ప్లేయర్?కు మాత్రం ఇది అరంగేట్రం కానుండడం విశేషం. గతేడాది ఐపీఎల్?లో టోర్నమెంట్?లో రాణించిన 22ఏళ్ల దిల్లీ క్యాపిటల్స్ బౌలర్?కు ఆసియా గేమ్స్?లో ఆడే అవకాశం దక్కినట్లు తెలుస్తోంది. మరో మూడు రోజుల్లో ఆసియా గేమ్స్ ప్రారంభం కానున్న నేపథ్యంలో టీమ్‌ఇండియాకు రీసెంట్?గా ఎదురుదెబ్బ తగిలింది. దిల్లీ వేదికగా ఇటీవల అఫ్గానిస్థాన్?తో జరిగిన తొలి టీ20 మ్యాచ్?లో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 'సైడ్ స్ట్రెయిన్' (పక్కటెముకల వద్ద కండరాల గాయం)కు గురయ్యాడు. దీంతో అతడు ఈ సిరీస్?లో మిగిలిన మ్యాచ్?లకు దూరమయ్యాడు. అయితే ఈ సిరీస్?తోపాటు వరుణ్ ఆసియా గేమ్స్? నుంచి కూడా దూరమయ్యాడు. దీంతో సెలక్టర్లు అతడి రిప్లేస్?మెంట్?గా ఐపీఎల్ స్టార్, స్పిన్ ఆల్?రౌండర్ విప్రజ్ నిగమ్?ను ఎంపిక చేసినట్లు ప్రముఖ వార్తా సంస్థ పీటీఐ తమ రిపోర్ట్?లో పేర్కొంది. "గాయం కారణంగా వరుణ్ కొద్దిరోజులు అందుబాటులో ఉండడు. అతడు గాయం నుంచి కోలుకోవాల్సి ఉంది. దీంతో అతడు ఈ పోటీలకు దూరమయ్యాడు. అయితే అతడి రిప్లేస్?మెంట్ కోసం సెలక్టర్ల జాబితాలో విప్రాజ్ నిగమ్, కుల్దీప్ యాదవ్ ఇద్దరి పేర్లు ఉన్నాయి. అయితే లెగ్ స్పిన్నర్? కమ్ ఆల్?రౌండ్ విప్రజ్? నిగమ్? వైపే సెలక్టర్లు మొగ్గు చూపించారు. రాబోయే ఆసియా గేమ్స్?లో వరుణ్ స్థానాన్ని విప్రజ్ నిగమ్ భర్తీ చేయనున్నాడు" అని బీసీసీఐ వర్గాలు చెప్పినట్లు పీటీఐ పేర్కొంది. విప్రాజ్ నిగమ్ బౌలింగ్?తోపాటు బ్యాటింగ్?లోనూ మెరుపులు మెరిపించగలడు. 2025లో ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చిన అతడు ఆకట్టుకున్నాడు. ఈ టోర్నీలో తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని కూడా ప్రదర్శించాడు. టీ20ల్లో స్ట్రైక్ రేట్ 176గా ఉండడం విశేషం. విప్రాజ్ బంతితో రాణించడమే కాకుండా, లోయార్డర్‌లో వేగంగా పరుగులు సాధించగల సామర్థ్యం అతడికి ఉంది. కాగా, అఫ్ఘానిస్థాన్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో 35 ఏళ్ల వరుణ్ చక్రవర్తి గాయపడ్డాడు. మ్యాచ్ తర్వాత అతను అసౌకర్యంగా ఉన్నట్లు తెలిపాడు. ఆ తర్వాత అతడికి ఎమ్?ఆర్?ఐ స్కాన్ చేయించగా, పక్కటెముకల్లో గాయం ఉన్నట్లు తేలింది. దీంతో అతడిని బీసీసీఐ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'కు పంపించారు. అక్కడ కొన్ని రోజులు రిహబిలిటేషన్ చేయనున్నాడు. ఇటీవలే హ్యామ్‌స్ట్రింగ్ సమస్య నుంచి కోలుకుని జాతీయ జట్టులోకి తిరిగి వచ్చిన వరుణ్ మళ్లీ తొలి మ్యాచ్?లోనే గాయపడడం అతడికి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. కాగా, కుల్దీప్?ను కాదని విప్రజ్??ను ఎంపిక చేయడంపై ఓ కారణం ఉంది. ఈనెలలో ఆఖరి వారంలో భారత్ జట్టు వెస్టిండీస్?తో వన్డే సిరీస్ ఆడాల్సి ఉంది. ఇందులో కుల్దీప్ బరిలో దిగనున్నాడు. అందుకే విప్రజ్?ను ఆసియా గేమ్స్?కు పంపించారు.జపాన్‌లోని ఐచి-నగోయాలో సెప్టెంబర్ 19 నుంచి ఆసియా క్రీడలు ప్రారంభం కానున్నాయి. పురుషుల క్రికెట్ పోటీలు సెప్టెంబర్ 24న మొదలవుతాయి. అయితే భారత జట్టు నేరుగా క్వార్టర్-ఫైనల్ దశ నుంచే తన పోరాటాన్ని ప్రారంభిస్తుంది.

## అనంత్ నాగ్‌కు ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం

ఈ నెల 22న రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రధానం ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్‌ను సినీ రంగంలో అత్యున్నత ప్రతిష్టాత్మక పురస్కారం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. 2024 సంవత్సరానికి ఆయనకు ఈ అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. భారతీయ సినిమాకు అనంత్ నాగ్ అందించిన సేవలు, విశిష్టమైన సినీ ప్రస్థానానికి గుర్తింపుగా ఈ పురస్కారం అందించినట్లు కేంద్రం తెలిపింది. గుజరాత్‌లోని కేవడియాలో ఈ నెల 22న జరగనున్న 72వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రధానోత్సవంలో అనంత్ నాగ్‌కు... రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ పురస్కారం అందజేయనున్నారు. కన్నడతో పాటు పలు భాషల్లో దాదాపు 300కు పైగా సినిమాల్లో నటించారు అనంత్ నాగ్. ఆయనకు అత్యున్నత పురస్కారం దక్కడం పట్ల కన్నడ ఇండస్ట్రీతో పాటు సినీ అభిమానులు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.నటుడు అనంత్ నాగ్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారంతో సత్కరించబడిన ప్రఖ్యాత నటుడు అనంత్ నాగ్ గారికి అభినందనలు. గత కొన్ని దశాబ్దాలుగా, ఆయన సహజ నటన, అద్భుతమైన బహుముఖ ప్రజ్ఞ, అసాధారణమైన కళా నైపుణ్యం భారతీయ సినిమాపై, ముఖ్యంగా కన్నడ చిత్ర పరిశ్రమపై చెరగని ముద్ర వేశాయి. ఆయన పోషించిన ప్రతి పాత్రలోనూ సాటిలేని నటనను, జీవాన్ని నింపారు. ఒక గొప్ప కళాకారుడికి ఇది నిజంగా దక్కిన అర్హమైన గౌరవం.' అంటూ పోస్ట్ చేశారు. దాదాపు 5 దశాబ్దాల సినీ ప్రయాణంలో అనంత్ నాగ్... కన్నడతో పాటు తెలుగు, హిందీ, మరాఠీ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో దాదాపు 300కు పైగా సినిమాల్లో నటించారు. తన నటనతో ఎంతో మంది ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు. థియేటర్ నటుడిగా కెరీర్ ప్రారంభించిన ఆయన... 1973లో కన్నడ మూవీ 'సంకల్ప'తో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత మంథన్, కొండుర, కల్‌యుగ్ తదితర చిత్రాలు ఆయనకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి.ఆర్కే నారాయణన్ కథల ఆధారంగా తెరకెక్కించిన ఫేమస్ టీవీ సీరియల్ 'మాల్గుడి డేస్'లో అనంత్ నాగ్ మిఠాయి వాలా పాత్రతో దేశవ్యాప్తంగా పాపులర్ అయ్యారు. అలాగే, రాజ కుమార, గాలిపట 2, కేజీఎఫ్, కన్నేశ్వర రామ వంటి మూవీస్ మరింత పేరు తీసుకొచ్చాయి. తెలుగులో భీష్మ, బాలు, అనుగ్రహం, శంఖారావం వంటి చిత్రాల్లో నటించారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం 2025లో 'పద్మ భూషణ్'తో గౌరవించింది. ఇప్పుడు అత్యున్నత దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందించనుంది.

## 'ఎల్లమ్మ' సినిమాలో హీరోయిన్‌గా 'రోమాంచకం' బ్యూటీ?



టాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్‌లలో ఒకటైన 'ఎల్లమ్మ' సినిమాకు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. టాలెంటెడ్ డైరెక్టర్ వేణు ఎల్దండి దర్శకత్వంలో, రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ భారీ చిత్రంలో హీరోయిన్‌గా యువ నటి అనంతిక సనిల్‌కుమార్ నటించబోతున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ త్వరలోనే అధికారికంగా ప్రకటించబోతున్నట్లు సమాచారం. 'బలగం' వంటి ఎమోషనల్ అండ్ సక్సెస్ ఫుల్ సినిమా తర్వాత వేణు ఎల్దండి తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో నాయిక పాత్రకు తగినట్టుగా అనంతిక సనిల్‌కుమార్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం. నటనకు ఆస్కారం ఉన్న ఈ పాత్రలో ఆమె తన పెర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను మెప్పించనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ వేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్‌లను త్వరలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు

## వేగం పెంచిన 'ధర్మన్'




సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ చిత్రం 'ధర్మన్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మూడో షెడ్యూల్ బుధవారం ప్రారంభమైంది. ఈ విషయాన్ని దర్శకుడు అశ్వత్ తన ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. షూటింగ్ సెట్స్ నుంచి ఒక ఆసక్తికరమైన బిహైండ్-ది-సీన్స్ (బీటీఎస్) వీడియో క్లిప్‌ను ఆయన పంచుకున్నారు. ఈ వీడియోలో సూపర్ స్టార్ రజనీకాంత్, నటి రాశి ఖన్నాతో ముచ్చటిస్తూ కనిపించారు. "ధర్మన్ మూడో షెడ్యూల్ కోసం మళ్లీ తలైవర్‌తో కలిశాను" అంటూ ఈ పోస్ట్‌కు క్యాప్షన్ జోడించారు. ఈ క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇటీవలే సెప్టెంబర్ 4న ఈ చిత్ర రెండో షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్ర నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్.. రజనీకాంత్ ఒక సీనియర్ మెడికల్ ఫ్యాకల్టీగా జూనియర్ డాక్టర్లకు పాఠాలు చెబుతున్న సన్నివేశాలతో కూడిన వీడియోను విడుదల చేసింది. ఈ లుక్‌కు అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఈ చిత్రాన్ని లోకనాయకుడు కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మిస్తున్నారు. కమల్ నిర్మాణంలో రజనీ నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. 'ధర్మమే వెల్లుమ్' (ధర్మమే గెలుస్తుంది) అనే ట్యాగ్‌లైన్‌తో కమల్ హాసన్ స్వయంగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ చిత్రంలో రజనీకాంత్ ఒక వైద్యుడి పాత్రలో నటిస్తూనే, సమాజంలోని నేరస్థులను శిక్షించే శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. గతంలో విడుదలైన టైటిల్ పోస్టర్‌లో ఆపరేషన్ థియేటర్‌లో స్కాల్‌పెల్ చేతిలో పట్టుకుని, ఒక రౌడీ మృతదేహంపై కాలు వేసి ఉన్న రజనీకాంత్ లుక్ సినిమాపై ఉత్కంఠను మరింత పెంచింది. ఈ చిత్రానికి యువ సంచలనం అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీతలైన అన్బరివ్ ద్వయం స్టంట్స్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. వరుస షెడ్యూళ్లతో సినిమాను వేగంగా పూర్తి చేసేందుకు చిత్ర యూనిట్ ప్రణాళికలు రచిస్తోంది.

# 'ది ప్యారడైజ్'కు సెన్సార్ పూర్తి..

నేచురల్ స్టార్ నాని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్' సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఫిల్మ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఏ సర్టిఫికేట్ జారీ చేసింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన ఈ సినిమా మొత్తం 2 గంటల 49 నిమిషాల నిడివితో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం గురించి నాని మాట్లాడుతూ, తన 18 ఏళ్ల సినీ కెరీర్‌లో ఇంతగా శ్రమించిన సినిమా మరొకటి లేదని అన్నారు. "శారీరకంగా, మానసికంగా 'ది ప్యారడైజ్' నన్ను బాగా అలసిపోయేలా చేసింది. ఇంత కష్టపడి నేను మరో సినిమాకు పనిచేయలేదు" అని ఇటీవల మీడియా సమావేశంలో తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులపై కూడా ఆయన స్పష్టత ఇచ్చారు. "సినిమాలో నీటి అడుగున సన్నివేశాలు ఉన్నాయని, వెయ్యి మందితో ఫైట్ ఉంటుందని వార్తలు వస్తున్నాయి. వాటిలో నిజం లేదు. ఇది ఒక వాస్తవిక కథ. యాక్షన్ సన్నివేశాలు చాలా ఉన్నాయి. హింసలో కూడా ఓ భావోద్వేగం ప్రేక్షకులకు కనపడుతుంది" అని వివరించారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ, "సినిమా కాస్త ఆలస్యమైనా, విడుదలైన ప్రతి అప్‌డేట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇది ఒక విప్లవాత్మక, భావోద్వేగభరితమైన చిత్రం. తల్లీకొడుకుల కథతో పాటు, అణచివేతకు గురైన ఒక సమాజం కథ ఇది" అని అన్నారు. కాళోజీ మాటలను గుర్తుచేస్తూ, "'పుట్టుక మనది, చావు మనది, కానీ మన బతుకంతా దేశానిది' అనే వాక్యం ఈ కథకు స్ఫూర్తి. దేశం కోసం పోరాడిన ప్రజలకు, అదే దేశంలో చోటు లేనప్పుడు ఏం చేయాలో తెలియక తిరగబడటమే 'ది ప్యారడైజ్' కథ" అని తెలిపారు. అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తిస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 24న విడుదల కానుంది.




# ఓటీటీలోనూ సత్తా చాటుతోన్న విశ్వనాథ్ అండ్ సన్స్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, మమితా బైజు జంటగా నటించిన సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ ఫ్యామిలీ డ్రామా థియేటర్లలో భారీ విజయం సాధించింది. అనంతరం సెప్టెంబర్ 11న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీ థియేటర్ రన్‌లోనే కాదు.. ఓటీటీలోనూ తన సత్తా చాటుతోంది. ఈ క్రమంలో ముఖ్యంగా దళపతి విజయ్, ప్రభాస్ సినిమాల వ్యూస్‌ను అధిగమిస్తూ సూర్య మూవీ సరికొత్త రికార్డు సృష్టించింది. 'విశ్వనాథ్ అండ్ సన్స్' తొలి వారంలోనే రికార్డు స్థాయి వ్యూస్ సొంతం చేసుకుంది. నెట్‌ఫ్లిక్స్ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. ఈ సినిమా తొలి వారం (సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు)లోనే 5.5 మిలియన్ వ్యూస్ సాధించింది. మొత్తం 14.6 మిలియన్ వ్యూయింగ్ అవర్స్ నమోదు చేసింది. ప్రపంచవ్యాప్తంగా నెట్‌ఫ్లిక్స్ నాన్-ఇంగ్లిష్ మూవీస్ ట్రెండింగ్ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. ఈ రికార్డు బట్టి చూస్తే ఈ సినిమాకు ఇండియాలోనే కాకుండా విదేశీ మార్కెట్లలోనూ ప్రేక్షకుల ఆదరణ లభిస్తోంది. నెట్‌ఫ్లిక్స్‌లో ప్రస్తుతం ఈ సినిమా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులో ఉంది. 5.5 మిలియన్ వ్యూస్‌తో 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. 2026లో థియేటర్ల తర్వాత ఓటీటీలోకి వచ్చిన సౌత్ ఇండియన్ సినిమాల ఫస్ట్ వీక్ వ్యూయర్‌షిప్‌లో టాప్ లో నిలిచింది. అంతకుముందు విజయ్ మూవీ బ్లాస్ 4.4 మిలియన్ వ్యూస్‌తో టాప్ ఉండగా.. సూర్య సినిమా ఆ రికార్డును బ్రేక్ చేసింది. కరా 3.8 మిలియన్, జననాయగన్ 3.6 మిలియన్, ప్రభాస్ 'రాజాసాబ్ 3.4 మిలియన్ వ్యూస్‌తో తదుపరి స్థానాల్లో నిలిచాయి. అంటే సూర్య సినిమా థియేటర్లలో సాధించిన విజయాన్ని ఓటీటీ రిలీజ్ తర్వాత కూడా కొనసాగించిందని చెప్పొచ్చు. ఇదే సమయంలో మరో రికార్డు నమోదైంది. నెట్‌ఫ్లిక్స్‌లో థియేట్రికల్ రిలీజ్ తర్వాత స్ట్రీమింగ్‌కు వచ్చిన సౌత్ ఇండియన్ సినిమాల ఆల్‌టైమ్ ఫస్ట్ వీక్ వ్యూయర్‌షిప్‌లో 'విశ్వనాథ్ అండ్ సన్స్' 5.5 మిలియన్ వ్యూస్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో అల్లు అర్జున్ పుష్ప 2 5.8 మిలియన్ వ్యూస్‌తో మొదటిస్థానంలో ఉండగా.. ఆ తర్వాత 'విశ్వనాథ్ అండ్ సన్స్' 5.5 మిలియన్‌తో నిలిచింది. ఇడ్లీ కాడాయి 5.2 మిలియన్, లక్కీ భాస్కర్ 5.1 మిలియన్, బాస్ట్ 4.4 మిలియన్ వ్యూస్‌తో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అంటే కేవలం 2026లోనే కాకుండా నెట్‌ఫ్లిక్స్‌లో సౌత్ సినిమాల డిజిటల్ వ్యూస్‌లో కూడా కూడా సూర్య మూవీ టాప్‌లో నిలిచిందన్నమాట. ఇక సూర్య మూవీకి అంతర్జాతీయంగా కూడా మంచి ఆదరణ లభిస్తోంది. 14 దేశాల్లో నెట్‌ఫ్లిక్స్ టాప్ 10లో ఈ సినిమా ట్రెండింగ్ లో ఉంది. బహ్రెయిన్, శ్రీలంక, భారత్, యూఏఈ వంటి దేశాల్లో టాప్ స్థానంలో నిలిచినట్టు నెట్ ఫిక్స్ తెలిపింది. ఇది సూర్య సినిమాకు ఉన్న మార్కెట్‌ను మరోసారి చూపిస్తోంది. ముఖ్యంగా తెలుగు, తమిళం అనే రెండు ప్రధాన మార్కెట్లతో పాటు ఇతర భాషల్లోనూ విడుదల కావడంతో ఈ సినిమా ఈ రేంజ్‌లో గ్లోబల్ రీచ్ అందుకుందని చెప్పాలి.




Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com